Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు

ఆయుర్వేద చికిత్స

శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము

నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం

మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :113 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు మంగళవారం 11 ఆగస్టు 2025 పేజీలు :12 వెల రూ5 /-


## నెలాఖరులో... స్థానిక 'నగారా

### సన్నద్ధంగా ఉండాలని క్యాడర్‌కు టీపీసీసీ ఆదేశాల



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ నెలాఖరులో నగారా మోగే అవకాశాలున్నాయి. ఎన్నికలకు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేయాలని టీపీసీసీ నుంచి ఎమ్మెల్యేలు, నాయకులకు ఆదేశాలు అందినట్లు సమాచారం, రాజకీయాల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై చేసిన బిల్లులు, ఆర్డినెన్స్‌లు ఆమోదం కోసం రాష్ట్రపతి చెంతకు చేరాయి.వాటిని ఆమోదించేలా ఇటీవల మూడు రోజుల పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి సహ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు ఢిల్లీలోనే ఉన్నారు. జంతర్ మంతర్ వద్ద ఇండియా కూటమి ఎంపీలతో కలిసి ధర్నా చేశారు. పార్లమెంట్‌లో చర్చకు వాయిదా తీర్మానాలు ఇస్తే ప్రభుత్వం తోసి పుచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన మేరకు గడువు ముంచుకు వస్తున్నది. ఆ గడువులోగానే ఎన్నికలు నిర్వహించేం దుకు ముందుకు పోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఓవైపు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపపై కేంద్రంపై ఒత్తిడి పెంచుతూనే, మరోవైపు ఎన్నికల నిర్వహణకు అధికార పార్టీ సన్నద్ధం అవుతున్నది. రాజకీయాల వ్యవహారాల కమిటీ పీఏసీ,లోమంత్రులతో చర్చించిన తర్వాత ఎన్నికలపై ముందుకు సాగుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన మేరకు రెండు, మూడు రోజుల్లో సమావేశాలు నిర్వహిం చేందుకు సన్నద్ధం అవుతున్నారని పార్టీ వర్గాల సమాచారం. ఎన్నికల విషయమై ప్రభుత్వం మూడు మార్గాలను అన్వేషిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో తీసుక వచ్చిన పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్న 50 శాతం రిజర్వేషన్ల నిబంధనను పక్కనబెట్టి జీఓ తీసుకరావడం, ఎన్నికలు నిర్వహించకుండా నిలువరించడం, పార్టీ పరంగా 42 శాతం సీట్లు కేటాయించే మార్గాలను అన్వేషిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఇప్పటికే ఆలస్యమయ్యింది. ఏడాది నుంచి ఏడాదిన్నర కాలంగా మండల, జిల్లా పరిషత్‌లు, గ్రామ పంచాయతీలు, ఆరు మాసాలుగా మున్సి పాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికల నిర్వహణలో జాప్యంపై ప్రభుత్వంపై రాజకీయ పక్షాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

**పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించే యోచన:**

రిజర్వేషన్లపై జీఓ తీసుక వస్తే ఎవరైనా కోర్టును ఆశ్రయించే అవకాశాలు న్నాయి. చివరగా పార్టీ పరంగా 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించి ముందుకు పోవాలని భావిస్తున్నారు. మొదట జీఓ జారీ చేసి, దాని పర్యావసానాన్ని గమనిం చిన తర్వాత ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఎట్టిపరిస్థితుల్లో ఈ నెలాఖరు వరకు గ్రామ పంచాయతీ లేదా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఏదో ఒక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశాలున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి 50 శాతానికి మించకుండానే జనాభా, ఓటర్ల ప్రాతిపదికన స్థానాలను రిజర్వు చేయనున్నారు. సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ స్థానాలకు రొటేషన్ ప్రకారమే రిజర్వు చేయనున్నారు. 42 శాతం రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం లభించకుంటే ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ వైఖరిని ఎండగట్టాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో చేసిన 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకపోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 20 నెలల కాలంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేసిన కులగణన సర్వే, అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లులు, పంచాయతీరాజ్ చట్ట సవరణ కోసం తీసుక వచ్చిన ఆర్డినెన్స్‌ల గురించి ప్రజలకు వివరించాలని భావిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు నగారా మోగే అవకాశాలున్నాయని, స్థానిక ఎన్నికలకు పార్టీ క్యాడర్ సన్నద్ధంగా ఉండాలని టీపీసీసీ నుంచి ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తున్నది. పెద్దపల్లి జిల్లాలో 263 గ్రామ పంచాయతీలు, 13 మం డల, జిల్లా పరిషత్ స్థానాలను, 137 ఎంపీటీసీ స్థానాల్లో మెజారిటీ స్థానాలను చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ తహతహలాడుతోంది.

### సివిల్స్ కు సన్నద్ధమయ్యే వారికి
## సాయం చేస్తాం : భట్టి



**హైదరాబాద్:** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా సాయం అందిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. సివిల్స్ కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని అన్నారు. ప్రజాభవన్ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా చెక్కుల పంపిణీ చేశారు. సివిల్స్– 2025 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ అందజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్– 2024 విజేతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మీరు ముందుకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. విజయవంతంగా రెండో సంవత్సరం ఈ పథకం అమలు చేస్తున్నామని, రూ. లక్ష చెక్కును అభ్యర్థులకు అందిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### మంత్రి పదవి ముఖ్యం కాదు..
## అవినీతి రహిత పాలన అందించాలి

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**హైదరాబాద్ ఆగస్టు 11:** మంత్రి పదవి ఇస్తామన్న హామీని అధిష్టానం అమలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంత్రి పదవి హామీ వాస్తవమేనని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారని అన్నారు. భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారన్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, తెలంగాణ సమాజ ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలని ఆశిస్తున్నాని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

### బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను
## వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాల ర్యాలి

**రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో సహా పలువురి నేతల అరెస్ట్**



**న్యూఢిల్లీ ఆగష్టు 11:** పార్లమెంట్ హౌజ్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ఆఫీసు వరకు ర్యాలీ తీసే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మార్గమధ్యంలో వాళ్లను అడ్డుకుని అరెస్టు చేశారు. వారితో పాటు ఇతర విపక్ష నేతల్ని కూడా ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బస్సుల్లోకి ఎక్కించి పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌కు కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గేతో పాటు జైరాం రమేశ్‌ను తరలించారు. తమ పోరాటం రాజకీయం కోసం కాదు అని, రాజ్యాంగం కోసం అని రాహుల్ గాంధీ రిపోర్టర్లకు తెలిపారు. నిజాలు యావత్ దేశం ముందు ఉన్నాయని అన్నారు.

## విద్య ఉంటే ఏదైనా సాధించవచ్చు.. అది మా ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్:**ప్రజా భవన్ లో రాజీవ్ అభయ హస్త కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గోన్నారు. మంత్రి మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సివిల్ అభయహస్తం కార్యక్రమం ప్రారంభించడం చాలాసంతోషం ఉంది. రాజీవ్ గాంధీ సివిల్ అభయ హస్తం ప్రారంభం అయ్యి రెండు సంవత్సరాలు పూర్తి అయింది. గతంలో సింగరేణి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నడూ జరగలేదు. భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు.మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇలాంటి కార్యక్రమం ఎన్నో తీసుకొస్తూ స్కిల్ డెవలప్మెంట్ కోసం యూనివర్సిటీ ఏర్పాటు ఫోర్త్ సిటిలో ఏర్పాటు చేయనున్నాం. పాలిటెక్నిక్,ఐటిఐ సెంటర్లను సిఎస్ఆర్ ఫండ్స్ తో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్గా మార్చి దాదాపుగా 65 సెంటర్లు ప్రారంభించాం. నా నియోజకవర్గంలో 86కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మించాం....త్వరలో ప్రారంభించబోతున్నాం. ఇంజనీరింగ్ పాస్ అయిన స్కిల్ లేక ఇంటర్వ్యూలో సెలెక్ట్ అవ్వలేకపోతున్నారు...జాబ్ కావాలని మా దగ్గరికి చాలామంది వస్తుంటారు . గ్రామీణ ప్రాంతాలలో నుంచి వచ్చిన వారికి అకాడమిక్లో మెరిట్ ఉన్న స్కిల్స్ లేకపోవడం వల్ల జాబ్ రాలేకపోతుంది. మా ప్రభుత్వం నూతన విద్య విధానం తీసుకొచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి 200 కోట్లతో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభిస్తున్నమని అన్నారు.ఒకే దగ్గర అన్ని సామాజిక వర్గాల వారు ఉండే విధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభించబోతున్నాం. ఇప్పటికే 58 ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతుంది. విద్య ఉంటే ఏదైనా సాధించవచ్చు అని మా ప్రభుత్వ లక్ష్యం . ఇంత పెద్ద భారతదేశంలో స్పోర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించలేని పరిస్థితిలో ఉన్నాం....అందుకే మా ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించబోతుందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉన్నా విద్యారంగానికి 22 శాతం పైన బడ్జెట్ కేటాయించాం. నేను ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీలో నా అపార్ట్మెంట్ సివిల్స్,మెయిన్స్ ప్రిపేర్ అయ్యేవాళ్ళకు ఇచ్చాను.... అందులో చాలామంది సెలెక్ట్ అయ్యారని అన్నారు.అందులో గౌతమి,రాహుల్ ఏసీపీగా సెలెక్ట్ అయ్యి ఉమ్మడి నల్గొండ జిల్లాలో పని చేస్తున్నారు. రాజకీయ నాయకులు ఐదేళ్లు పదేళ్లు ఉంటారు...ఐఏఎస్ ఐపీఎస్ 35,40 ఏళ్లు సర్వీస్ లో ఉంటారు . దేశానికి రాష్ట్రానికి పుట్టిన ఊరికి తల్లిదండ్రులకు గౌరవం తెచ్చే విధంగా, ప్రజల గుండెల్లో నాటుకు పోయే విధంగా మీ రిటైర్మెంట్ తర్వాత ఉండాలి. సివిల్ సర్వీస్ ప్రిపేర్ అయ్యేవారికి మా ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుంది. సివిల్స్ లో అర్హత సాధించిన వారికి అల్ ది బెస్ట్ తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకుని రావాలని కోరుకుంటున్నానని అన్నారు.

### బీజేపీ, బీఆర్ఎస్ మధ్య
## రహస్య ఒప్పందాలు..

**మంత్రి శ్రీధర్ బాబు హాట్ కామెంట్స్**



**కరీంనగర్ జిల్లా ఆగస్టు11 :** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని క్లారిటీ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫెస్టోలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) మంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### మాజీ ఉపరాష్ట్రపతి
## జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?

**ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రతిపక్షాలు**



**న్యూ డిల్లీ ఆగస్టు 11:**ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఇదే విషయమై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయత్నించినట్లు చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేకపోతున్నట్లు వెల్లడించారు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని లేఖలో సంజయ్ రౌత్ పేర్కొన్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

### టర్కీలో భూకంపం..
## 16 భవనాలు నేలమట్టం

**రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.1గా నమోదు**

**ఇస్తాంబుల్ ఆగష్టు 11:** టర్కీని భూకంపం వణికించింది. బలికెసిర్ ప్రావిన్సులో ఆదివారం సాయంత్రం భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.1గా నమోదైంది. ఈ భూకంప తీవ్రతకు 200 కిలోమీటర్ల దూరంలోని ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించింది. భూకంపం ధాటికి సిందిర్గి పట్టణంలో దాదాపు 16 భవనాలు నేలమట్టం అయ్యాయి. శిథిలాల కింద చిక్కుకుని 29 మంది తీవ్రంగా గాయపడగా, ఓ యువతి ప్రాణాలు కోల్పోయింది. శిథిలాలను తొలగించేందుకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.టర్కీ తరుచూ భూకంపాల ప్రభావానికి గురవుతుంది. టర్కీలో 2023 ఫిబ్రవరిలో సంభవించిన భూకంపం.. బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. 53 వేల మంది బలయ్యారు. పురాతన నగరం ఆంటియోక్ సర్వనాశనమైంది. గత నెల జులై మొదట్లో కూడా 5.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ సమయంలో ఒకరు మరణించగా, 69 మంది గాయపడ్డారు.

# సంపాదకీయం

# మోడీ రాజీపడ్డారా...

మోడీ దౌత్య నీతిపై ప్రతిపక్షాల అవహేళనలు చేస్తున్నారు. ట్రంప్ ను వాటేసుకున్నాడు.. కౌగిలించుకున్నాడు. ఇండియాకు తీసుకొచ్చి సన్మానం చేశాడు. బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకున్నాడు. మరి ఇవన్నీ ట్రంప్ విషయంలో చేస్తే.. మోడీకి ట్రంప్ నుంచి మంచి శాస్తి జరిగిందని ప్రతిపక్ష నేతల చేస్తున్నారు. వాళ్లు చెప్పిన వరకూ నిజం. ఇది నిజమే..కానీ ట్రంప్ తోనే కాదు.. అమెరికాలోని అన్ని పార్టీల నేతలతోనూ మోడీ ఇలానే ప్రవర్తిస్తారు. బ్రిటన్ ప్రధానితోనూ, కెనడా ప్రధాని, ఆస్ట్రేలియా ప్రధానితోనూ అంతే స్నేహంగా మోడీ మెలుగుతారు.ఒబామాతో, బైడెన్ తోనూ మోడీ స్నేహం ఒకేలా ఉంటుంది. మోడీ దౌత్యనీతిలో ప్రధాన అంశం 'వ్యక్తిగత సంబంధాలు'.. ఇది కొన్ని సార్లు ఉపయోగపడుతాయి.. మరికొన్ని సార్లు ఉపయోగపడవు. ఖతార్ లో భారతీయులకు ఉరిశిక్ష పడితే ఆ దేశాన్ని ఒప్పించి విముక్తి చేసిన ఘనత మోడీ. ఉక్రెయిన్ తో రష్యా యుద్ధంలో ఒకరోజు యుద్ధం ఆపించి భారతీయులను ఆ దేశం నుంచి తీసుకొచ్చిన ఘనత మోడీది. మోడీ వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి ఆయన ఇంటికి పిలవకుండానే వెళ్లాడు. పాక్ దాడి చేస్తే యుద్ధం చేస్తున్నారు. కఠినంగా వ్యవహరిస్తున్నారు. జీ జిన్ పింగ్ భారత్ వచ్చారు. చైనాకు మోడీ వెళ్లారు. కానీ చైనా సైనికులు మనపై దాడి చేస్తే మోడీ రాజీపడలేదు. ట్రంప్ మోడీకి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. రైతులకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుంది. మత్స్యకారులు, పశువు పోషకులు విషయంలో కూడా మేము రాజీపడం. దీనికి నేను వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి రావచ్చు. దానికి సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యలు చేశారు.భారత్ పై కొద్ది రోజులుగా డోనాల్డ్ ట్రంప్ విషం కక్కుతూనే ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా 50% సుంకం విధించేశాడు. ప్రధానంగా రష్యాతో చమురు కొనుగోలుతో పాటు యూఎస్ నుంచి డైరీ ప్రోడక్టు దిగుమతికి నో చెప్పడమే కూడా కారణమని తెలుస్తోంది. 8 కోట్ల మందికి పైగా రైతులు భారత్‌తో పాల ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో యుఎస్ నుంచి కూడా ఉత్పత్తులను మనం దిగుమతులు చేసుకుంటే భారత రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒకవేళ యుఎస్ ప్రొడక్ట్స్ వస్తే ఏటా సుమారు లక్షల కోట్ల రూపాయలు దేశ ఆదాయాన్ని కూడా కోల్పోతామని అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే భారత్ నో చెప్పగా ట్రేడ్ డీల్ ఆగిపోయినట్లు కూడా సమాచారం.మెరికా నుంచి ఈ పాల ఉత్పత్తులను దిగుమతులు చేసుకోవడం కూడా మతపరంగా ఒక సున్నితమైన అంశం. మన దేశంలో ఆవుకు గడ్డి ఆహారంగా పెడతారు. కానీ అమెరికా ఆవులకు మాంసం ,మాంస ఉత్పత్తులను ఆహారంగా వేస్తారు. ఇలా చేయడం వల్ల మతపరంగా సున్నితమైన అంశం. ఎన్నో డిమాండ్ల నేపథ్యంలో భారతీ దీన్ని వ్యతిరేకించింది. ఇది స్థానిక రైతులకు కూడా జీవనోపాధి ప్రమాదంలో పడేస్తుంది. ఇప్పటికే రైతులు ఆదాయాలు తక్కువ. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సమ్మాన్ నిధి యోజన ద్వారా ప్రతి ఏటా ఆరువేల రూపాయలు కూడా రైతుల కోసం డైరెక్ట్ బెనిఫిట్రస్ జమ చేస్తున్నారు. అంతేకాదు ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన ద్వారా కూడా నీటిపారుదల సమస్యను పరిష్కరించింది. చిన్న రైతుల వ్యవస్థీకృత శక్తి పెరిగింది. ప్రాసెసింగ్ యూనిట్ లో నిల్వాల కూడా వేగవంతం చేసింది.ఎంఎస్ స్వామినాథన్ వార్షికోత్సవాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. భారతరత్న, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రివల్యూషన్ ఎంఎస్ స్వామినాథన్ మూడు పదుల వయసులోనే దేశ భవితవ్యాన్నే మార్చారు. కరువు భారీ నుంచి రక్షించారు. యూఎస్, మెక్సికో, జపాన్ శాస్త్రవేత్తలతో కలిసి వరి, గోధుమ వంగడాలపై పరిశోధనలు చేసి ఎంతో గాను ఉపయోగపడ్డారు. భారత్ వెనక్కి తిరిగి చూడలేని స్థితిలో ఇప్పుడు ఉందంటే అయిన పాత్ర కీలకం. భారత్ ఇప్పుడు ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. అమెరి కాతో వివాదం నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. 23వ రష్యా – భారత్ వార్షిక సదస్సుకు రావాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధంపై తాజా పరిణామాలను మోడీకి పుతిన్ వివరించారు. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. భారత్ శాంతివైపు ఉందన్న స్థిర వైఖరిని ఈ సందర్భంగా మోడీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే.. భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లకు ప్రతిస్పందనగా కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించారు. అంతేకా దు.. ఇప్పటికే ఫిక్స్ అయినా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు. తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఇండియాకు ఆహ్వానించారు. దీనిపై ట్రంప్ ఎలా స్పందిస్తారో అని ఆసక్తి నెలకొంది.దేశ ప్రజలను ఎక్కడ తాకట్టు పెట్టడం లేదు.

# నేడు విక్రమ్ సారాభాయి జయంతి

## భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయి

భారత అంతరిక్ష పరిశోధనకు మూల పురుషుడు విక్రమ్ సారాభాయి. అందుకే ఈయన పేరుమీద అంటే విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఉంది. ఇది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన ప్రధాన కేంద్రం. ఇది భారత ఉపగ్రహ కార్యక్రమానికి చెందిన అంతరిక్ష వాహనాల (శాటిలైట్స్)ను తయారు చేస్తుంది. ఈ కేంద్రం కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉంది. ఈ కేంద్రం 1962 లో తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషనుగా మొదలైంది. 1971 డిసెంబరు 30న భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడైన డా. విక్రం సారాభాయ్ మరణం తర్వాత, ఈ కేంద్రానికి ఆయన పేరు పెట్టారు. ఈ కేంద్రంలోనే సౌండింగు రాకెట్లు, రోహిణి, మేనక లాంచర్లు, ఎస్సెల్వీ, ఏఎస్సెల్వీ, పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి మార్క్ 3 మొదలైన వాహక నౌకల రూపకల్పన కేంద్రమిది. విక్రమ్ సారాభాయి గత 1919 ఆగస్టు 12వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాదులో జన్మించారు. వారి కుటుంబం ధనవంతులైన వ్యాపారస్తుల కుటుంబం. ఆయన తండ్రి అంబాలాల్ సారాభాయ్ అక్కడ పేరు పొందిన పారిశ్రామికవేత్త. ఆయనకు అక్కడ ఎన్నో మిల్లులు ఉండేవి. అంబాలాల్, సరళా దేవి దంపతులకు కలిగిన ఎనిమిది మంది సంతానంలో విక్రం సారాభాయ్ ఒకడు. తన ఎనిమిది మంది పిల్లలను చదివించడానికి విక్రం సారాభాయి తల్లి మాంటిస్సోరీ తరహాలో ఒక ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసింది. వీరి కుటుంబం స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉండటం మూలాన వారింటికి




మహాత్మాగాంధీ, మోతీలాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, మరియు జవహర్‌లాల్ నెహ్రూ మొదలైన ఎంతో మంది ప్రముఖులు తరచూ వస్తూ ఉండేవారు. వీరు విక్రం సారాభాయ్ వ్యక్తిత్వాన్ని ఎంతగానో ప్రభావితం చేశారు. అహమ్మదాబాదులోని గుజరాత్ కళాశాలలో మెట్రిక్ విద్యను పూర్తి చేసుకున్న విక్రమ్ సారాభాయ్... తరువాత పై చదువుల కోసం ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లారు. 1940వ సంవత్సరంలో అక్కడ నాచురల్ సైన్సెస్‌లో, ట్రిపోస్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం కావటంతో భారతదేశానికి తిరిగివచ్చిన విక్రమ్ సారాభాయ్... బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో సర్ సీ.వీ.రామన్ పర్యవేక్షణలో కాస్మిక్ కిరణాలపై పరిశోధన మొదలుపెట్టారు.

తదనంతరం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత 1945వ సంవత్సరంలో తిరిగి కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వెళ్లి పీహెచ్‌డీ పట్టాను సాధించుకుని 1947లో తిరిగి భారత్ చేరుకున్నారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించినపుడు... భారత భవిష్యత్ అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమేగాకుండా, ఆ శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూకు వివరించి, ఆయనను ఒప్పించారు. ఆ పిమ్మట భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హొమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (ఐఎన్‌సీఓఎస్‌పీఏఆర్) సెంటర్‌ను ఆయన ఏర్పాటు చేశారు. తదనంతరం ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ఇస్రో ఎన్నో విజయాలను సాధించి భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపచేసింది. 'భారత అంతరిక్ష రంగ పితామహుడు'గా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయంగానూ అర్థవంతమైన పాత్ర పోషించగలగాలంటే, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంలో మనం ఎవరికీ తీసిపోకుండా ఉండాలని చెప్పి, ఆ దిశగా కృషి చేసిన సారాభాయ్ 1971, డిసెంబరు 31వ తేదీన పరమపదించారు.

# చంద్రబాబు బొమ్మే.. ఐడెంటెటీనా...

**విజయవాడ, ఆగస్టు 11:**నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు 95 సీఎం అంటూ దూసుకుపోతున్నారు. గత మూడు పర్యాయాలకు భిన్నంగా వ్యవహరిస్తూ, వినూత్న రాజకీయాన్ని ఆవిష్కరిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం, పెట్టుబడులను ఆకర్షించి కొత్త ఉద్యోగాలు సృష్టించడం అన్న లక్ష్యాలతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. గడిచిన 14 నెలలుగా పాలనలో సంస్కరణలు తీసుకువచ్చిన చంద్రబాబు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టానని అంటున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలకు డబ్బు కేటాయించి వైసీపీ విమర్శలు తిప్పికొడుతున్నారు. తన పనితీరుతో అందరితో శభాష్ అనిపించుకోవాలని తాపత్రయపడుతున్న సీఎం.. సొంత కేడర్ నుంచి ఎదురవుతున్న విమర్శల నుంచి తప్పించుకోలేకపోతున్నారని అంటున్నారు. ఏడాది క్రితం 4.%గా% ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబుపై విపక్షం కన్నా ఎక్కువగా స్వపక్షమే విమర్శలు గుప్పిస్తోంది. 95 సీఎం అంటూ వేగంగా అడుగులు వేస్తున్న చంద్రబాబు.. కార్యకర్తలను సంతృప్తి పరిచే నిర్ణయాలు తీసుకోవడంలో ఎడతెగని జాప్యం చేస్తున్నారని విమర్శలు ఎదుర్కొంటున్నారు. దీనికి టీడీపీ సోషల్ మీడియా వేదికలనే ఉదాహరణగా చెబుతున్నారు. రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలో చంద్రబాబు నాన్చుడు ధోరణిపై సోషల్ మీడియా సైనికులు అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచి మండిపడుతున్నారు. అయితే సోషల్ సైనికులు ఒత్తిడికి తలొగ్గి తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేమని పార్టీ పెద్దలు తొలుత చెప్పుకొచ్చారు. సొంత వారి విమర్శల నుంచి చంద్రబాబును రక్షించే ప్రయత్నం చేశారు. అయితే ఏడాది



అయినా ఈ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో సోషల్ మీడియా శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు అధికార చట్రంలో బంధీ మరోవైపు తాను పూర్తిగా మారిపోయినట్లు చెప్పుకుంటున్న సీఎం చంద్రబాబు.. మళ్లీ అధికారుల చట్రబంధంలోకి క్రమంగా ఇరుక్కుంటున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పార్టీ కార్యకర్తలకు చంద్రబాబుకు మధ్య యథావిధిగా గ్యాప్ వచ్చేస్తోందని అంటున్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కార్యకర్తలకన్నా అధికార యంత్రాంగానికి ఎక్కువ విలువనివ్వడం వల్ల రాజకీయంగా నష్టపోతున్నామని వ్యాఖ్యలు ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయని చెబుతున్నారు. గత 14 నెలలో సీఎం ఎక్కువగా అధికార కార్యక్రమాలకే ప్రాధాన్యమిస్తున్నారని, కార్యకర్తల సాధకబాధలు తెలుసుకోడానికి అసలు సమయం కేటాయించడం లేదని విమర్శలు ఎక్కువవుతున్నాయి. తాను పూర్తిస్థాయిలో పనిచేస్తున్నా, మంత్రులు, ఎమ్మెల్యేలు సరిగా పనిచేయడం లేదన్న చంద్రబాబు వ్యాఖ్యలపైనా నిరసన వ్యక్తమవుతోందని అంటున్నారు. చంద్రబాబు సీఎంగా వ్యవహరిస్తున్నారే కానీ, పార్టీ అధినేతగా తమ సమస్యలు తెలుసుకోవడం లేదని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతర్గత సంభాషణల్లో వాపోతున్నారని చెబుతున్నారు. వచ్చేఎన్నికల నాటికి పేదరికం అంతం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న చంద్రబాబు నియోజకవర్గాల్లో తమ పరిస్థితిని అర్థం చేసుకోకుండా టార్గెట్లు పెట్టడంపైనా ఎమ్మెల్యేలు, మంత్రులు లబోదిబోమంటున్నారని అంటున్నారు. అందుబాటులో లేని అధినేత ఈ సారి పాలనలో తనలో పూర్తిస్థాయి రాజకీయ నాయకుడిని చూస్తారని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విషయంపైనా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో ఓ సారి మంత్రి, ఎమ్మెల్యేలతో డిన్నర్ భేటీలు నిర్వహిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఒకరోజు మాత్రమే ఆ పనిచేశారని అంటున్నారు. నిత్యం బిజీ షెడ్యూలుతో సీఎం ఉండటం వల్ల పార్టీ పరమైన సమస్యలు, రాజకీయ నిర్ణయాల విషయంలో ఆయనను సంప్రదించడం కుదరడం లేదని అంటున్నారు. పార్టీ పరంగా మంత్రి లోకేశ్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా అందుబాటులో ఉంటున్నా, చంద్రబాబు దృష్టికి తేకుండా ఏ నిర్ణయం తీసుకోలేని వాతావరణం ఉండటం కూడా నియోజకవర్గాల్లో ఇబ్బందులు సృష్టిస్తోందని ఎమ్మెల్యేలు వాపోతున్నారు. దీంతో చంద్రబాబు ఎప్పటిలా వన్ వేలో ప్రయాణిస్తూ తమను వెనక్కి వదిలేస్తున్నారని టీడీపీ ప్రజాప్రతినిధులు లబోదిబోమంటున్నారు.

# ట్రంప్ టారిఫ్...
# అల్లాడుతున్న అమెరికన్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా ఫస్ట్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రపంచ దేశాలపై విధిస్తున్న టారిఫ్‌లు ఇప్పుడు ఆ దేశానికే నష్టం చేస్తున్నాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌లు ప్రపంచ వాణిజ్య వ్యవస్థలో కలకలం రేపుతున్నాయి. ఈ ఏకపక్ష వాణిజ్య విధానాలు విదేశీ దిగుమతులను లక్ష్యంగా చేసుకున్నప్పటికీ, అమెరికన్ వినియోగదారులపైనే ఎక్కువ భారం పడుతోంది. దుస్తుల నుంచి రోజువారీ అవసర వస్తువుల వరకు ధరలు ఆకాశాన్ని అంటడంతో, అమెరికన్లు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు ఈ ధరల పెరుగుదలను స్పష్టంగా చూపిస్తున్నాయి.ట్రంప్ టారిఫ్‌లు, ముఖ్యంగా చైనా, భారత్, కెనడా, మెక్సికో వంటి దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై విధించిన అధిక సుంకాలు, అమెరికాలో వస్తువుల ధరలను గణనీయంగా పెంచాయి. గతంలో 6 డాలర్లకు లభించిన దుస్తులు ఇప్పుడు 10 డాలర్లకు చేరాయి, అంటే దాదాపు 66% ధరల పెరుగుదల. ఇతర రోజువారీ వస్తువుల ధరలు కూడా 1 డాలర్ నుంచి 10 డాలర్ల వరకు పెరిగాయి. ఈ ధరల పెంపు సామాన్య అమెరికన్ కుటుంబాల బడ్జెట్‌పై తీవ్ర ఒత్తిడి తెస్తోంది. ఈ సుంకాల వల్ల అమెరికన్ కుటుంబాల వార్షిక ఖర్చు సగటున రూ. 2 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగి, జీవన వ్యయం గణనీయంగా పెరుగుతుంది. అమెరికన్లు సూపర్‌మార్కెట్లలో, దుకాణాల్లో ధరల షాక్‌ను రికార్డ్ చేస్తూ, తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ట్రంప్ టారిఫ్‌ల ఉద్దేశం అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించడం, వాణిజ్య లోటును తగ్గించడం అని పేర్కొన్నారు. అయితే, ఈ విధానం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదని విశ్లేషకులు అంటున్నారు. చైనా నుంచి 34%, భారత్ నుంచి 26%,



యూరోపియన్ యూనియన్ నుంచి 20% వంటి అధిక సుంకాలు విధించడంతో, దిగుమతి వస్తువుల ధరలు పెరిగాయి. ఈ ధరల పెంపు అమెరికన్ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతోంది. ఈ టారిఫ్‌లకు ప్రతీకారంగా ఇతర దేశాలు కూడా అమెరికా వస్తువులపై సుంకాలు విధిస్తున్నాయి. కెనడా 155 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన అమెరికా దిగుమతులపై 25% సుంకం విధించింది. చైనా కూడా అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలు విధిస్తూ, ప్రపంచ వాణిజ్య సంస్థలో ట్రంప్ నిర్ణయాన్ని సవాలు చేస్తోంది. ఈ వాణిజ్య యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊహించని నష్టాన్ని కలిగిస్తోంది.ఇదిలా ఉంటే.. ట్రంప్ టారిఫ్‌లు కేవలం అమెరికన్లకు మాత్రమే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ సుంకాల వల్ల అంతర్జాతీయ వాణిజ్యం క్షీణించి సప్లై చైన్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. యూరోపియన్ యూనియన్, చైనా, జపాన్ వంటి దేశాలు ఈ టారిఫ్‌లను 'అన్యాయమైన' చర్యగా ఖండిస్తూ, ప్రతీకార చర్యలకు దిగాయి. ఇది అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో అలజడిని కలిగించింది. భారత్‌లో సెన్సెక్స్ 76,617 పాయింట్ల నుంచి 75,811 పాయింట్లకు పడిపోయింది, ఇతర ఆసియా మార్కెట్లు కూడా నష్టాలను చవిచూశాయి. టారిఫ్‌ల వల్ల డాలర్ బాండ్ల మార్కెట్‌లో సంక్షోభం ఏర్పడింది. జపాన్ వంటి దేశాలు వందల బిలియన్ డాలర్ల విలువైన బాండ్లను విక్రయించడం ప్రారంభించాయి, ఇది అమెరికా ఆర్థిక విశ్వసనీయతపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ పరిణామాలు డాలర్ విలువను బలహీనపరిచే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ భారత్‌పై 26% నుంచి 50% వరకు సుంకాలు విధించారు, దీనికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులు కొనసాగించడమే కారణమని పేర్కొన్నారు. ఈ సుంకాలు భారత ఎగుమతులను దెబ్బతీసినప్పటికీ, కొన్ని రంగాలైతే లాభపడే అవకాశం ఉంది. చైనాపై అధిక సుంకాల వల్ల భారతీయ టెక్స్‌టైల్, ఫార్మా, ఆటోమొబైల్ విడిభాగాల రంగాలు అమెరికా మార్కెట్‌లో పోటీతత్వాన్ని పెంచుకోవచ్చు.విజయమా, విఫలమా?ట్రంప్ టారిఫ్‌లు అమెరికా ఆర్థిక వ్యవస్థను రక్షించడంలో విజయవంతం కాకపోవచ్చని నిపుణులు అంటున్నారు. ఈ సుంకాలు స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించే బదులు, వినియోగదారులపై ఆర్థిక భారం మోపుతున్నాయి. అమెరికన్ ఆర్థిక వేత్తలు ఈ టారిఫ్‌లను 'రెండు వైపులా పదునైన కత్తి'గా అభివర్ణిస్తున్నారు. అంతేకాదు, ఈ విధానాలు అమెరికా యొక్క అంతర్జాతీయ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి, ఇది దీర్ఘకాలంలో ఆర్థిక నష్టాలకు దారితీస్తుంది.

# రామచంద్రరావు బండి మార్క్..

**హైదరాబాద్, ఆగస్టు 11:**బండి సంజయ్ భారతీయ జనతా పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు.. పార్టీ వ్యవహారాలు జోరుగా సాగేవి. అప్పట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తెలంగాణకు అనేక పర్యాయాలు వచ్చారు.. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అన్నట్టుగా సంకేతాలు ఇచ్చారు. సంజయ్ కూడా పార్టీ కార్యకలాపాలను ఉధృతంగా సాగించేవారు. భారత రాష్ట్ర సమితి పరిపాలన కాలంలో బండి సంజయ్ రెండు పర్యాయాలు పోలీసుల చేతిలో అరెస్టు అయ్యారు. బండి సంజయ్ నాయకత్వంలోనే భారతీయ జనతా పార్టీ దుబ్బాక ఉప ఎన్నికల్లో విజయం సాధించింది. గ్రేట్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి తిరుగులేని పోటీ ఇచ్చింది. మునుగోడు ఉప ఎన్నికల్లోనూ రెండవ స్థానంలో నిలిచింది. హుజరాబాద్ ఉప ఎన్నికల్లోనూ విజయం సాధించింది. ఒకరకంగా బండి సంజయ్ భారతీయ జనతా పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో జవసత్వాలు కల్పించారని చెప్పుకోవచ్చు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధినాయకత్వం ఒకసారి గా బండి సంజయ్ ని తప్పించింది. ఆయన స్థానంలో కిషన్ రెడ్డి నియమించింది. ఆయినప్పటికీ భారతీయ జనతా పార్టీ 2018 ఎన్నికల తో



పోల్చుకుంటే 2023లో గణనీయమైన ఫలితాలను సాధించింది. పార్లమెంటు ఎన్నికల్లో ఏకంగా 8 స్థానాలను సొంతం చేసుకుంది. అయితే బండి సంజయ్ కనుక తెలంగాణ రాష్ట్రానికి అధ్యక్షుడిగా ఉంటే పార్లమెంటు స్థానాలు మరిన్ని పెరిగేవని రాజకీయ విశ్లేషకులు అంటుంటారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం ఎందువల్ల బండి సంజయ్ ని మార్చాల్సివచ్చిందో ఇప్పటికీ క్లారిటీ లేదు. బండి సంజయ్ కి కేంద్ర మంత్రి పదవి ఇచ్చినప్పటికీ.. ఇప్పటికీ కార్యకర్తల్లో సంజయ్ లేని లోటు కనిపిస్తూనే ఉంది.ఇటీవల రామచంద్రరావు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి అధ్యక్షుడిగా నియమించింది. ఆయనకు అధ్యక్ష పదవిని ఇవ్వడాన్ని పార్టీలో కొంతమంది నాయకులు జీర్ణించుకోలేకపోయారు. నేరుగా తమ నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ బిజెపి కేంద్ర నాయకత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేదు. అయితే ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ కు పార్టీ కేంద్ర నాయకత్వం తెరలేపినట్టు కనిపిస్తోంది. అందువల్లే భారత రాష్ట్రసమితికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు కాషాయ కండువా కప్పుకుంటున్నారు. ఇప్పటికే అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరారు. ఇంకా కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు లైన్లో ఉన్నారని రామచంద్రరావు అంటున్నారు. ఒకవేళ గనుక ఇదే స్థాయిలో చేరికలు గనుక కొనసాగితే బిజెపి 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి బలపడుతుందని కాషాయ పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు.. రామచంద్ర రావు బండి సంజయ్ మాదిరిగానే పార్టీలో దూకుడు పెంచడానికి ప్రయత్నిస్తున్నారని వారు చర్చించుకుంటున్నారు.. ఒకవేళ రామచంద్రరావు సంజయ్ మాదిరిగానే జోరు కొనసాగిస్తే మాత్రం బిజెపికి తిరుగు ఉండదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## ఈసీని కాపాడేందుకు బీజేపీ ప్రయత్నించడం సిగ్గుమాలిన చర్య

**బీజేపీ అధ్యక్షులు రామచంద్ర రావు ఓట్ల చోరీ పై నిజాలు చెప్పే దమ్ముందా?**

**ఓట్ల చోరీ చేసి అధికారంలో వచ్చిన వాళ్ళు వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలి**

**కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎలక్షన్ కమిషన్ దొంగలను సస్పెండ్ చేసి ఎన్నికలు నిర్వహించాలి**

**ఇండియా కూటమి నేతలను అరెస్టు చేయడం పట్ల బ్లాక్ డే గా పరిగణించాలి**

**ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ డిమాండ్**

**హైదరాబాద్ ఆగస్టు 11:**:బ్రిటిష్ కాలంలో భారతీయులందరికీ ఓటు హక్కు లేదు దేశంలో రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉంది అప్పట్లో బీజేపీ , ఆర్ఎస్ఎస్, హిందూ మహా సభ సంస్థలు మను ధర్మం కోసం దేశానికి స్వాతంత్ర్యం వద్దని కొట్లాడాయన్నారు. మను ధర్మం కోసం బీజేపీ దాని అనుబంధ సంఘాలు రాజ్యాంగ బద్ద సంస్థలను బలహీన పరిచే పరిస్థితి కర్ణాటక మహాదేవ బలి పురంలో దొంగ ఓట్ల పై రాహుల్ గాంధీ గారు డాక్యుమెంట్ తో సహా నిరూపించారు ఓట్ల చోరీ పై రాహుల్ గాంధీ నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ దాని అనుబంధ సంఘాలు నేతలు దాడి చేసే పరిస్థితి దాపురించింది దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్ష నాయకుడిని, ఇండియా కూటమి నేతలను అరెస్టు చేయడం పట్ల బ్లాక్ డే గా పరిగణించాలి ఈసీని కాపాడేందుకు బీజేపీ ప్రయత్నించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.ఓట్ల చోరీ చేసి అధికారంలో వచ్చిన వాళ్ళు వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలి కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎలక్షన్ కమిషన్ దొంగలను సస్పెండ్ చేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉంది రాహుల్ గాంధీ బయటపెట్టిన డేటాను తీసుకొని బీజేపీ అధ్యక్షులు రామచంద్ర రావు ఓట్ల చోరీ పై నిజాలు చెప్పే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ లో దొంగలు దూరారు.

## ఉద్యమానికి రెడీ అవుతున్న రాహుల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:**దేశవ్యాప్తంగా స్వతంత్ర క్రాంతి పేరుతో కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఉద్యమించేందుకు రెడీ అయ్యారు. ఎన్నికల సంఘం-బీజేపీతో కుమ్మక్కయిందని, ఓట్లను తారుమారుచేసి బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపిస్తున్నారు. అంతేకాదు.. మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక సహా పలురాష్ట్రాల్లో ఓట్ల తారుమార్లు, ఇతర అవకతవకలపై ఉద్యమిస్తామని కూడా ప్రకటించారు. దీనికి సంబంధించి గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేస్తున్నట్టు చెబుతున్నారు. ఇక, కేంద్ర ఎన్నికల సంఘంపై ఇప్పటికే అనుమానాలు ఉన్న.. కొన్ని పార్టీలు కూడా కాంగ్రెస్‌కుదన్నుగా నిలిచాయి. మరీ ముఖ్యంగా తమిళనాడు సీఎం స్టాలిన్ , పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వంటివా రు రాహుల్‌కు ఈ విషయంలో దోహదపడేందుకు రెడీ అయ్యారు. ఉద్యమానికి సహకరిస్తామంటూ.. మౌఖి కంగా ప్రకటించారు. వచ్చే ఏడాది తమ తమ రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ముందుగానే అప్రమత్తమైనట్టు తెలుస్తోంది.. మొత్తంగా ఎన్నికల విధానం, ఓటర్ల జాబితా రూపకల్పన, నకిలీ ఓటర్లు, ఒకే పేరుతో వేలాది ఓట్లు.. ఇలా కొన్ని ప్రతిపాదనలతో రాహుల్ ఉద్యమిస్తున్నారు. ప్రధానంగా బూత్‌లలో రికార్డు చేసిన సీసీ టీవీ ఫుటేజీని ధ్వంసం చేయడం, ఓటర్ల జాబితాను డిజిటల్ రూపంలో ఇవ్వకపోవడం.. వంటి వాటిని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఈ అంశాలపైనే దేశవ్యాప్తంగా ఉద్యమించేందుకు రాహుల్ ముందుకు వచ్చారు. అయితే.. ఈ విషయంలో కాంగ్రెస్‌లోని మేధావివర్గం మరో సూచన చేస్తోంది. ఈ అంశాలు కరెక్టేనని.. కానీ, ఇంతకు మించి మరో అంశం కూడా చూడాలని సూచిస్తున్నారు. మరోవైపు ప్రజలను ఈవీఎంలకు దూరంగా ప్రేరేపించాలి. అంటే.. బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తే.. తాము ఓటు వేసేందుకు వచ్చేది లేదని ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి. ఇది కీలకం. ఈ దిశగా రాహుల్ ప్రయత్నించాలి. అప్పుటు అవకతవకలకు అవకాశం తగ్గుతుంది.%--% అని సీనియర్ నేత జైరాం రామేష్ వ్యాఖ్యానించారు. ఇదే అభిప్రాయాన్ని మహారాష్ట్ర మాజీ సీఎం శరద్ పవార్ కూడా చెప్పుకొచ్చారు. మరి రాహుల్ ఈ దిశగా అడుగులు వేస్తారో.. లేదో చూడాలి.

## పకడ్బందీ ప్రణాళిక తో కరీంనగర్ అభివృద్ధి మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తాం

**మంత్రి శ్రీధర్ బాబు**



**కరీంనగర్:** నగరంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలతో కలిసి పలు అభివృద్ధి పనుల ప్రారంభం. సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన.పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఒక మాడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన. ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళు_న్నామని పేర్కొన్నారు. నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయనీ, వాటితో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు 79 లక్షలతో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామనీ, ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో తాము ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ రన్ అయిందనీ, తమ ప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్శిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం, జిల్లాఅధికారులు, , మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది

**రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది**

**కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది: కేటీఆర్**



**హైదరాబాద్ ఆగస్టు 11:**రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా, అప్పులతో ఏం చేస్తున్నారో ప్రభుత్వం బయటపెట్టాలి. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కానీ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించింది అని కేటీఆర్ మండి పడ్డారు.కాగ్ ఇచ్చిన తాజా నివేదికలోని అంశాలను ప్రస్తావన, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైంది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకున్నారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయ్యింది. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా కట్టలేదు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారు? ? అని కేటీఆర్ని లదీశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# జనసేన ఆఫీసులో తెలంగాణ మంత్రులు




**హైదరాబాద్, ఆగస్టు 11:**తెలుగు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయం వద్దకు తెలంగాణ మంత్రులు వెళ్లారు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి జనసేన కేంద్ర కార్యాలయం వద్దకు వెళ్లారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరుపున ఏపీ ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ వీరికి స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కొండపల్లి బొమ్మలతో కూడిన జ్ఞాపికలను బహూకరించారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే పోలవరం బనకచర్ల ప్రాజెక్టు వ్యవహారంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రాజకీయాలు వేడెక్కాయి. సముద్రంలో కలిసే గోదావరి వరద జలాలను వాడుకుని రాయలసీమను సస్యశ్యామలం చేస్తామంటూ పోలవరం బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. సుమారుగా 80 వేల కోట్లతో ఈ ప్రాజెక్టు రూపకల్పనకు శ్రీకారం చుట్టుంది. అయితే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రం నీటి హక్కులకు భంగం కలుగుతుందంటూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రాజెక్టు మీద అభ్యంతరం తెలిపారు. కేంద్ర జలసంఘం వద్ద కూడా దీనిపై తమ అభ్యంతరాలను తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలతో బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేకులు పడ్డాయి.ఇలా రెండు రాష్ట్రాల మధ్యన రాజకీయ వాతావరణం వేడెక్కిన తరుణంలో తెలంగాణ మంత్రులు ఐదుగురు.. జనసేన కేంద్ర కార్యాలయంలో దిగటం ప్రాధాన్యం సంతరించుకుంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి, కోమటిరెడ్డి, వాకిటి శ్రీహరి జనసేన ఆఫీసు ప్రాంగణంలో కనిపించడం ఆసక్తి రేకెత్తించింది.అయితే వీరంతా ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తూ మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయం హెలిప్యాడ్ వాడుకున్నట్లు తెలిసింది. ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రులంతా హెలికాప్టర్‌లో వెళ్లగా.. వీరు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ల్యాండ్ అయింది. ఈ సందర్భంగా పిడుగు హరిప్రసాద్ జనసేన నేతలతో కలిసి తెలంగాణ మంత్రులకు స్వాగతం పలికారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

## హైడ్రాకు మార్షల్స్ షాక్..



**స్పందించిన రంగనాథ్**

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్( శాఖ కూడా.. జీతాలు పెంచే అంశంపై పరిశీలన చేస్తుందని తెలిపారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఎక్కువ గంటలు పనిచేస్తే.. ఓవర్ టైమ్ ఇవ్వాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని రంగనాథ్ వెల్లడించారు.

## రైతు బీమా రెన్యువల్ చివరి తేది ఆగస్టు 14

**జిల్లా వ్యవసాయ అధికారి జాడిబాబు**




**జయశంకర్ భూపాలపల్లి:** రైతు కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడం ఎందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకం రెన్యూవల్ ప్రక్రియ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతుంది 2018 ఆగస్టు 15 నుంచి అమల్లో అమల్లోకి వచ్చింది ఈ పథకంలో 18 నుండి 59 ఏళ్ల వయసుగల పట్టాదార్ పాస్ బుక్ కలిగిన సాగు రైతులు అర్హులు ప్రమాదం అనారోగ్యం లేదా ఇతర కారణాలవల్ల రైతులు మరణించిన పక్షంలో నామినికి ఎల్ఐసి ద్వారా ఐదు లక్షలు ఒకేసారి అందజేస్తారు ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వం భరిస్తుంది ప్రతి సంవత్సరం ఆగస్టు 15 నుంచి తదుపరి ఆగస్టు 14 వరకు భీమా చెల్లుబాటులో ఉండగా రెన్యువల్ లేదా కొత్తగా నమోదు కావాలనుకునే రైతులు సమీపంలోని ఏఈఓ లేదా రైతు వేదికలో గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులకు సూచించారు పాస్ బుక్ ఆధార్ మరియు నామిని వివరాలు తాజాగా ఉండాలని తెలిపారు మరణం సంభవించిన వెంటనే ఏ ఈ ఓ కు సమాచారం ఇచ్చి అవసరమైన పత్రాలు సమర్పించాలి . జూన్ 5.2025 వరకు పట్టా పాస్ బుక్ పొందిన రైతులు అర్హులని జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబు వెల్లడించారు

## ములుగు జిల్లా ఇంచర్లలో పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు

**12 ఎకరాల భూమి కేటాయించిన ప్రభుత్వం**

**శంకుస్థాపన చేసిన మంత్రులు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి సీతక్క.**

దేశంలో వంట నూనెల లోటును పూడ్చేందుకు ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించి అనేక రాయితీలు కల్పించడంతో వేలాది ఎకరాల్లో రైతులు పంట సాగు చేయగా, కొన్ని ప్రాంతాల్లో దిగుబడి మొదలైంది. అయితే పంట మారెటింగ్, ఆయిల్ పామ్ గెలల విక్రయాలపై పలు అనుమానాలుండగా క్షేత్రస్థాయిలోనే కంపెనీలు కొనుగోలుచేస్తున్నాయి. కాంగ్రెస్ సర్కారు ఎట్టకేలకు ములుగు జిల్లా ఇంచర్ల శివారులో కె.ఎన్.బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో కంపెనీతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం 12 ఎకరాల భూమిని కేటాయించగా, ఫ్యాక్టరీ నిర్మాణంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆయిల్ పామ్ పండించే రైతుల కల సాకారం కానుంది.

## మాది అణ్వాయుధ దేశం.. మేం నాశనమైతే సగం ప్రపంచాన్ని మాతో తీసుకెళ్తాం..

**భారత్‌పై మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడ్డ పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్**

**వాషింగ్టన్ ఆగస్టు 11:** ఆపరేషన్ సిందూర్‌తో భారత్ చేత చావుదెబ్బ తిన్నప్పటికీ దాయాది పాకిస్థాన్ తీరులో ఎలాంటి మార్పూ లేదు. తాజాగా పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు.ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన భారత్ పై నోరు పారేసుకున్నారు. తమది అణ్వాయుధ దేశమని, అవసరమైతే అణుయుద్ధానికి దిగుతామంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగారు. తాము నాశనమైతే..తమతోపాటు సగం ప్రపంచాన్ని తీసుకెళ్తామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఫ్లోరిడాలోని టాంపాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మునీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా సింధునది వివాదాన్ని ప్రస్తావిస్తూ.. భారత్‌పై నోరుపారేసుకున్నారు. సింధు నది భారతీయుల ఆస్తిఏమీ కాదంటూ వ్యాఖ్యానించారు. ఆ నదిపై భారత్ డ్యామ్‌లు నిర్మించే వరకు ఎదురు చూస్తామని చెప్పారు. తమ వద్ద క్షిపణులకు ఎలాంటి కొదవ లేదని, ఆడ్యామ్‌లను పది క్షిపణులతో పేల్చేస్తామని హెచ్చరించారు. భారత్ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఏర్పడితే, తాము నాశనం అవుతూనే సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.కాగా, అసిం మునీర్ యూఎస్ సందర్శనకు వెళ్లడం రెండు నెలల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈఏడాది జూన్‌లో అసిం మునీర్ అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ సందర్భంగా ట్రంప్ వైట్ హౌస్‌లో మునీర్‌కు ప్రత్యేకంగా విందు కూడా ఇచ్చారు. ప్రతీకార సుంకాల నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో.. వాషింగ్టన్‌తో పాకిస్థాన్ సంబంధాలు బలపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

## ఉగ్రవాద నిర్మూలనే "ఆపరేషన్ సింధూర్" - సురభి వాణి దేవి ఎమ్మెల్సీ

**"ఆపరేషన్ సింధూర్ "కవిత్వ సంకలనం ఆవిష్కరణ**



**హైదరాబాద్, ఆగష్టు 11:** పీ. వీ. సాహిత్య పీఠం. కరీంనగర్. %ు% శరత్ సాహితీ కళా స్రవంతి, కరీం నగర్ సంయుక్త ఆధ్వర్యంలో డా. సబ్బని లక్ష్మీనారాయణ గారి సంపా దకత్వంలో వెలువడిన 'ఆపరేషన్ సిం దూర్' కవిత్వ సంకలనం ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 7న గురువారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజీలుమాదాపూర్, హైదరాబాద్ నందు జరిగింది. ప్రముఖ కవి సంకేపల్లి నాగేంద్రశర్మ సభాధ్యక్షత వహించిన కార్యక్రమానికి శ్రీమతి సురభి వాణి ఎమ్మెల్సీ గారు, ముఖ్య అతిథిగా వచ్చి పుస్తకమును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఇప్పటి తరం దేశభక్తి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. దేశశభక్తి అంటే ఎవరి పనిని వారు క్రమ శిక్షణయుతంగా చేయడమే అని చెప్పారు. ఆమె రేషన్ సింధూర్ ఘటన లో మన దేశం చూపిన శౌర్యంను స్ఫూర్తిగా నేటి విద్యార్థులు తీసుకోవాలని చెప్పా రు. ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ పద్య కవి డా. ఆచార్య ఫణీం ద్ర, ప్రముఖ న్యాయవాది శ్రీ గులాబీల మల్లారెడ్డి, పీ. వీ. సాహిత్య అధ్యక్షులు కె. వి. సంతోష్ బాబు. సురభి అజిత, శేఖర్ దంపతులు ఛత్రపతి శ్రీనివాస్, సాయి సుమంత్, జనగాని యుగేందర్, గందే పరశు రాంరావు, చెవ్వాకుల రామకృష్ణ, కాలే జ్ విద్యార్థులు, అధ్యాపకులు పాలొ న్నారు. కార్యక్రమములో సురభి వాణి "దేవి గారిని సంస్థ నిర్వాహకులు సన్మా న పత్రం సమర్పిస్తూ ఘనంగా సన్మాని పీఠం. అందించారు .. ఆహుతులైన కవుల ను, సంకలనంలో కవితలు వ్రాసిన కవుల , ను నిర్వాహకులు సన్మానించారు.

## గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ

**విస్తరణ కోసం కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్‌లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరారు. ఈ విషయం పై ఆమె లోక్‌సభలో ఎంపీ ప్రశ్నించారు.ఈ మేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి గారు సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్‌లో 170 మంది యువతకు ఆన్‌లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా 1,461 మందికి శిక్షణ ఇచ్చి, గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచమన్నారు. 2025-26లో 30 మందికి సౌర విద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్ యాక్సెస్ కోసం 2024 ఆగస్టు 13న ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ , గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (%+వవీ%)తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. అలాగే 2023 సెప్టెంబర్ 4న మెటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణను బలోపేతం చేశామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఈ-కామర్స్ శిక్షణ మరింత విస్తరింప చేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. దీంతో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామీణ, గిరిజన యువతకు స్థిరమైన ఆదాయాన్ని అందించడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# కవితది వ్యూహాత్మకమా...



**హైదరాబాద్, ఆగస్టు 11:** కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ మహిళా నాయకురాలు, తెలంగాణ ఉద్యమ నాయకురాలు. గులాబీ పార్టీ నుండి ఎంపీగా గెలిచిన మహిళా నేత. ప్రస్తుతం ఆ పార్టీ నుండే ఎమ్మెల్సీగా పని చేస్తున్నారు. అంతేకాకుండా, స్వయానా బీఆర్ఎస్ చీఫ్ కూతురుగా పార్టీలో గుర్తింపు పొందిన నేత. అయితే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయ పరిణామాలకు తగ్గట్టుగా తనదైన రాజకీయ భాష్యాన్ని తన చర్యల ద్వారా కవిత చెప్పకనే చెబుతున్నారు. సొంత పార్టీతోనే ఢీ అంటే ఢీ అనేలా సవాల్ విసురుతున్నారు. వ్యూహాత్మక కార్యాచరణతో గులాబీ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. మద్యం కుంభకోణం ఆరోపణలతో జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత కవిత తన సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడం, ఆ తర్వాత మీడియా సమావేశంలో తన లేఖను బయటపెట్టిన వారి పేర్లు వెల్లడి చేయాలని పార్టీని డిమాండ్ చేయడం తెలిసిందే. సమయం, సందర్భం చిక్కినప్పుడల్లా గులాబీ ముఖ్య నేతలపై కవిత రాజకీయ విమర్శలు చేస్తూనే ఉన్నారు. పార్టీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని బహిరంగంగానే మీడియా ముందు కవిత తన ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం.అంతటితో మౌనంగా ఉండని కవిత, తన ఆధ్వర్యంలో నడిచే తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా పలు చర్యలు చేపట్టారు. మరోవైపు, కాళేశ్వరం కమిషన్ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇందిరా పార్కు వద్ద ధర్నాకు దిగారు. బీఆర్ఎస్ పార్టీ చేయనిది తాను కేసీఆర్ కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించి, పార్టీకి, పార్టీ కార్యకర్తలకు తనదైన శైలిలో రాజకీయ సందేశం పంపారు. ఆ తర్వాత బీసీ ఉద్యమ కార్యాచరణను ఎత్తుకొని మరోసారి ఇందిరా పార్కు వద్ద ధర్నా చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అనుమతి లేకుండానే తాను ఆయా రాజకీయ పార్టీల నేతలను కలుసుకుని మద్దతు కోరడం విశేషం. ఈ చర్యలతోనే కవిత తన సొంత దారి తాను చూసుకుంటున్నానన్న సందేశం చెప్పకనే చెప్పారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు రాసిన లేఖ బయటపడిన నాటి నుండి కవిత తెలంగాణ భవన్ గడప తొక్కలేదు. అంతేకాదు, కేసీఆర్ నుండి కూడా ఎలాంటి ఆహ్వానం రాలేదు. చివరకు ఫాంహౌస్ నుండి కాళేశ్వరం కమిషన్ ఎదుటకు కేసీఆర్ బయలుదేరే సమయంలో కూడా కవిత దూరం దూరంగానే తండ్రిని ఫాలో అవ్వడం, మీడియాకు రిలీజ్ చేసిన దృశ్యాల్లో కనిపించడం విశేషం. అయితే అక్కడ ఏం జరిగిందన్నది మనం చెప్పలేం కానీ, రాజకీయ చతురుడైన కేసీఆర్ మీడియా ముందు ఏం చేసినా దానికి ఒక లెక్క ఉంటుందని, మీడియా ముందు ఎవరితో మాట్లాడినా, భుజం మీద చేయి వేసినా కూడా ఒక లెక్క ఉంటుందన్న విషయం గులాబీ పార్టీలో అందరికీ తెలిసిన విషయమే. అలాంటిది సొంత కూతురు, పార్టీలో సీనియర్ మహిళా నేత అయిన కవిత దూరంగా ఉండటం, కేసీఆర్ కూడా దూరంగా ఉన్నట్లు కనిపించడం కొట్టిపారేసే విషయం ఏమీ కాదు.ఇదిలా ఉంటే, కవిత ఇప్పటి వరకు చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో గులాబీ కండువా ఎక్కడా వేసుకోకపోవడం, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ ఈ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం గమనించాల్సిన మరో విషయం. కేసీఆర్ కోసం ఇందిరా పార్కు వద్ద చేసిన ధర్నాలోనూ తన సొంత సంస్థ అయిన తెలంగాణ జాగృతి కండువా కప్పుకొని పాల్గొన్నారు. ఆ తర్వాత బీసీ ఉద్యమంలోనూ తన కండువాతో పాటు, బీసీ ఉద్యమానికి సూచిక అయిన నీలి రంగు కండువా కప్పుకున్నారు. ఇక తాజాగా హెచ్ఎంఎస్ కార్మిక సంఘం నేతలతో జరిగిన సమావేశంలోనూ హెచ్ఎంఎస్ కండువా కప్పుకొని మీడియా ముందు కనిపించడం కూడా రాజకీయ సందేశంగానే చెప్పుకోవాలి. ఈ పరిణామాలన్నీ గమనిస్తే కవిత గులాబీ కండువాను దూరం పెట్టిందని తెలుస్తోంది.ఇక తాజా విషయానికి వస్తే, బీఆర్ఎస్ పార్టీ తనను ఒంటరి చేస్తోందని చెబుతున్న కవిత అందుకు తగ్గట్టుగా తన రాజకీయం ఏంటో చూపిస్తున్నట్లుంది. తెలంగాణలో సింగరేణి కార్మికుల ప్రభావం ఎక్కువే. చాలా నియోజకవర్గాల్లో వీరి ప్రభావం కనిపిస్తుంది. బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఇటీవలి ఎన్నికల్లో ఓటమి తర్వాత టీజీబీకేఎస్ పదవి నుండి కవితను తప్పించారు. ఆ స్థానంలో కొద్ది రోజుల క్రితమే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పార్టీ నియమించింది. ఈ పరిణామానికి కవిత కూడా దూకుడుగా స్పందిస్తుండటం చూస్తే ఢీ అంటే ఢీ అని బీఆర్ఎస్ కు సవాల్ విసురుతున్నట్లు కనిపిస్తుంది.ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి సంస్థకు అనుబంధంగా కార్మిక విభాగాన్ని పటిష్టం చేశారు. కొత్త శాఖలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఏ పార్టీతో సంబంధం లేని హెచ్ఎంఎస్ కార్మిక సంఘంతో భేటీ అయి వారితో కలిసి పని చేయనున్నట్లు ప్రకటించారు. ఇది చూస్తుంటే రానున్న రోజుల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగితే సింగరేణితో సహా ఆయా పారిశ్రామిక సంస్థల్లో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల ఓటమికి కవిత పని చేయాల్సి ఉంటుందనడంలో సందేహం లేదు. ఇదే జరిగితే బీఆర్ఎస్ తో కవిత అమీ తుమీ తేల్చుకునేందుకు సిద్ధపడినట్లే. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ లో ఎలాంటి రాజకీయ మార్పులు తెస్తాయో వేచి చూడాల్సిందే.బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా ఉంటూ, పార్టీ అనుబంధ కార్మిక సంఘాలు ఉన్నా, మరో పోటీ కార్మిక సంఘంతో కవిత చేతులు కలపడం అనేది పార్టీ లక్ష్మణ రేఖ దాటినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది రాజకీయంగా బీఆర్ఎస్ ను బలహీనపరిచే చర్యగా అభివర్ణిస్తున్నారు. పార్టీని కాదని కవిత చేసిన ధర్నాలు ఒక ఎత్తయితే, మరో కార్మిక సంఘంతో కలిసి పని చేస్తానని చెప్పడం మరో ఎత్తు. ఇది నేరుగా పార్టీకి సవాల్ విసిరినట్లే అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ చర్యల ద్వారా తాను బలమైన నాయకురాలిని అన్న సంకేతాన్ని పార్టీ అధినేత కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పంపుతున్నట్లు అభిప్రాయపడుతున్నారు.అయితే ఇప్పటి దాకా అటు కేసీఆర్ కానీ, కేటీఆర్ కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం, కవితపై క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోవడం లేదా ఈ అసమ్మతిని తగ్గించేలా పిలిచి మాట్లాడకపోవడం అనేది వ్యూహమా లేక ఇది దీర్ఘకాలికంగా పార్టీకి నష్టం చేస్తుందా అన్నది మాత్రం వేచి చూడాలి.

# రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు




**నిజామాబాద్, ఆగస్టు 11:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు ఆదేశించడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ముమ్మరం చేసింది. రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు సిద్ధమవుతున్నారు. నిజామాబాద్ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లకు ఒక విడత, బోధన్‌కు మరో విడత పోలింగ్ జరిగే అవకాశం ఉంది. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పెట్టెలు, బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేశారు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది.తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. స్థానిక సంస్థల పదవీకాలం పూర్తయ్యి దగ్గరదగ్గర ఏడాదిన్నర కావొస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహించలేదు. ఈ అంశంపై కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో.. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికల నిర్వహణ తప్పనిసరి అయ్యిందిఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ నిర్వహణకు సర్వం సిద్ధం చేసి రెడీగా ఉంది. నోటిఫికేషన్ రావడమే తరువాయి అంటున్నారు అధికారులు. అయితే త్వరలోనే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగున్నాయి. ఈ క్రమంలో సర్పంచి ఎన్నికలకు సంబంధించిన ఓ వార్త వినిపిస్తోంది. రెండు విడతల్లో సర్పంచి ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఆ వివరాలు..రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికల గురించి కీలక ప్రకటన చేసింది. గతంలో అనగా 2019 సర్పంచ్ ఎన్నికలు రెవెన్యూ డివిజన్ల వారీగా మూడు విడతలుగా జరిగేవి. కానీ ఈసారి రెండు విడతల్లోనే పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. దీనికి తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 2019లో పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరిగాయి. రాజకీయ పార్టీల గుర్తులు ఉండవు కాబట్టి ఫలితాలపై ప్రభావం ఉండదని అలా చేశారు. కానీ ఈసారి రెండు విడతల్లోనే పోలింగ్ పూర్తి కానుంది.ఈక్రమంలో నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, నిజామాబాద్, బోధన్ అనే మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. జిల్లా అధికారులు అంచనా ప్రకారం ఆర్మూర్, నిజామాబాద్ డివిజన్లకు ఒకసారి, బోధన్‌కు మరోసారి పోలింగ్ జరిగే అవకాశం ఉంది. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది అంటున్నారు. పంచాయతీ ఎన్నికలకు కావాల్సిన బ్యాలెట్ పెట్టెలు సిద్ధంగా ఉన్నాయని ఎన్నికల సంఘం అధికారులు తెలుపుతున్నారు.ఎన్నికల నిర్వహణ కోసం నిజామాబాద్ జిల్లాలో ఉన్న వాటితో పాటు కర్ణాటక నుంచి కూడా తెప్పించమని చెప్పుకొచ్చారు. సర్పంచ్ స్థానాలకు 2,531 జంబో పెట్టెలు, వార్డు సభ్యుల స్థానాలకు 1,380 చిన్న పెట్టెలు రెడీగా ఉన్నాయి. వాటికి మరమ్మతులు చేసి భద్రంగా ఉంచామని అధికారులు తెలిపారు. మొత్తం 545 గ్రామ పంచాయతీల్లో 5,022 వార్డులు ఉన్నాయి. మొదటి దశ పోలింగ్ అయిపోయిన తర్వాత బ్యాలెట్ పెట్టెలను రెండో విడత ఎన్నికలు జరిగే గ్రామాలకు తరలిస్తారు.బ్యాలెట్ పేపర్ల ముద్రణ కూడా పూర్తయిందని అధికారులు తెలిపారు. గులాబీ రంగువి (సర్పంచి) 9.21 లక్షలు, తెలుపు రంగువి (వార్డు సభ్యులు) 9.20 లక్షలు ముద్రించి ఎన్నికల విభాగం స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. ఎన్నికల సంఘం చెప్పిన విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.

# నేనా... రిటైర్మెంటా...



**హైదరాబాద్, ఆగస్టు 11:** ట్రెండ్‌కు అనుగుణంగా వెళ్లే నేతల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఒకరు. ట్రెండ్‌కు తగ్గట్టుగా మాటలు ఆడుతారు. తనపై మీడియాలో చర్చ జరిగేలా చేస్తారు. చివరకు తాను అలా అనలేదంటూ సెటైర్‌గా చెప్పడం వెన్నతో పెట్టిన విద్య. ఇప్పుడు అదే చేశారాయన. తెలంగాణ రాజకీయాల్లో కీలకమైన వ్యక్తుల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి ఒకరు. పాలు అమ్మిన దగ్గర నుంచి అంచెలంచెలుగా ఎదిగిన ఆయన, వ్యాపారవేత్తగా రాణించారు. ఆ తర్వాత విద్యాసంస్థలను స్థాపించారు. చివరకు రాజకీయ నేతగా మారారు. ఆయన నెక్ట్స్ ఏంటన్నది ఎవరికీ తెలీదు. రాజకీయాలకు దూరంగా ఉంటానని శనివారం చెప్పారు. మరుసటి రోజు ఆదివారం నాటికి మాట మార్చేశారు. రాజకీయాలకు దూరంగా ఉంటారని అన్నారని, వారసత్వం ఏమైనా కొనసాగిస్తారా? అంటూ మీడియా లేవనెత్తిన ప్రశ్నకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు ఎమ్మెల్యే మల్లారెడ్డి. తాను దూరంగా ఉంటానని అనలేదని, స్పీడ్‌లో ఆ విధంగా మెసేజ్ జారి పోయిందన్నారు. ఓ జర్నలిస్ట్ అడిగి ప్రశ్నకు ఈ విధంగా సమాధానం ఇచ్చానని తెలిపారు. మీరు టీడీపీలోకి వెళ్తారా? బీజేపీలోకి వెళ్తారా? తాను దేశంలోకి వెళ్లనని చెప్పానని, శనివారం చేసిన వ్యాఖ్యలను సమర్థించుకునే ప్రయత్నం చేశారు. రాజకీయాల్లో రిటైర్మెంట్ ఉండదన్నారు. విద్యాసంస్థలను దేశవ్యాప్తంగా ప్రారంభిస్తానని చెప్పానని తెలిపారు. జపాన్‌లో రిటైర్మెంట్ లేదని, తనకు రిటైర్మెంట్ లేదని చెప్పకనే చెప్పారు మల్లారెడ్డి. చివరకు తాను రాజకీయాల నుంచి తప్పుకునేది లేదని మనసులోని మాట బయటపెట్టారు మల్లారెడ్డి. ఆ రోజు ఏ పార్టీలో ఉంటానన్నది బయట పెట్టలేదు. బీఆర్ఎస్‌లో కంటిన్యూ అవుతారా? మరో పార్టీ వైపు చూస్తారా? అనేది చెప్పలేదు. టీడీపీ నుంచి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి టీడీపీ ఎంపీగా గెలిచి లోక్‌సభలో అడుగుపెట్టారు. ఆ తర్వాత తెలంగాణలో మారిన రాజకీయాల నేపథ్యంలో బీఆర్ఎస్ వైపు వెళ్లారు. ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పని చేశారు. ఆయన కున్న పాత పరిచయాలతో అన్నిపార్టీల అధినేతలతో టచ్‌లో ఉన్నారు. రేపటి రోజున పరిస్థితుల బట్టి మారిపోయే ఛాన్స్ లేకపోలేదు. గతంలో అమరావతి వెళ్లి సీఎం చంద్రబాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దాని వెనుక సారాంశం ఏంటో తెలీదు. కాకపోతే ఆయన టీడీపీలోకి వెళ్తారంటే జోరుగా ప్రచారం సాగింది. బంధువుల పెళ్లి నేపథ్యంలో శుభలేఖ ఇవ్వడానికి వెళ్లానని అన్నారు. ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఇప్పుడు ఈ విధంగా వ్యాఖ్యలు చేశారు. చివరకు మల్లన్న రూటు ఎటు? కంఫర్ట్‌గా ఉందని కారులో కంటిన్యూ అవుతారా? లేక మరేదైనా పార్టీ వైపు చూస్తున్నారా? అనేది ఆయన నోటి వెంట రాలేదు. అప్పుడప్పుడు అలా మీడియా ముందుకొచ్చి తాను ఉన్నానంటూ నేతలకు గుర్తు చేస్తున్నారని అంటున్నారు కొందరు నేతలు.

## డీ ఏ ఓ రైతుల సంక్షేమానికి కృషి చేశారు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి:** జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్ మరణం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వీరు నాయక్ సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వీరునాయక్ నెల రోజుల నుండి హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారని తెలిపారు.వీరు నాయక్ నిజాయితీ గల అధికారి అని, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన మంచి అధికారిని కోల్పోయామని అన్నారు. వీరునాయక్ సేవలు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు కలిగించాయన్నారు. ఆయన మృతి వ్యవసాయ శాఖకు తీరని లోటని పేర్కొంటూ వీరు నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ జిల్లా యంత్రాంగం తరపున వీరునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ఇంఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా




# రీఎంట్రీ మూవీ ఇదేనా?



కొన్నేళ్ల పాటు తెలుగులో తిరుగులేని హవా సాగించింది బాలీవుడ్ భామ పూజా హెగ్డే. తెలుగులో తన తొలి మూడు చిత్రాలు ముకుంద, ఒక లైలా కోసం, దువ్వాడ జగన్నాథం ఆశించిన ఫలితాలు అందించకపోయినా.. ఆమె కెరీర్‌కు ఢోకా లేకపోయింది. 'దువ్వాడ జగన్నాథం' సినిమాలో సూపర్ సెక్సీగా కనిపించి కుర్రాళ్ల గుండెలకు గాయాలు చేసిన పూజాకు అవకాశాలు వరుస కట్టాయి. మహేష్ బాబు, ఎన్టీఆర్, ప్రభాస్ లాంటి టాప్ స్టార్లతో సినిమాలు చేసిందామె. కానీ ఒక దశలో వరుస ఫ్లాపులు రావడంతో పూజా కెరీర్ డౌన్ అయిపోయింది. కొన్నేళ్ల నుంచి తెలుగులో సినిమానే చేయలేదు పూజా. ఆ సమయంలో హిందీ, తమిళంలో మాత్రం బాగానే అవకాశాలు దక్కించుకుంది. తెలుగు రీఎంట్రీ గురించి వార్తలు వస్తున్నాయి కానీ.. అవేవీ నిజం కాలేదు. ఐతే ఈ మధ్య 'రెట్రో' ప్రమోషన్ల కోసం హైదరాబాద్ వచ్చిన పూజా.. తన రీఎంట్రీ తెలుగు మూవీ దాదాపు ఓకే అయినట్లు చెప్పింది. ఆ కబురు కోసమే తన ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు పూజా చేయబోయే తర్వాత తెలుగు సినిమా గురించి సమాచారం బయటికి వచ్చింది. ఆమె నితిన్ సరసన నటించబోతున్నట్లు తెలుస్తోంది. వరుస ఫ్లాపులతో సతమతం అవుతున్న నితిన్.. త్వరలోనే విక్రమ్ కుమార్ దర్శకత్వంలో సినిమాను మొదలుపెట్టబోతున్నాడు. వీరి కలయికలో వచ్చిన 'ఇష్క్' ఎంత పెద్ద హిట్టయిందో తెలిసిందే. మళ్లీ సుదీర్ఘ విరామం తర్వాత వీళ్లిద్దరూ కలిసి సినిమా చేయబోతున్నారు.

# మహేష్ అసలైన మలుపు



నిన్న 50వ పడిలో అడుగుపెట్టిన సూపర్ స్టార్ మహేష్ బాబుకి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సెలబ్రిటీలతో మొదలుపెట్టి అతడు రీ రిలీజ్ థియేటర్లలో అభిమానుల దాకా అందరూ ఘనంగా జరుపుకున్నారు. అయితే అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సూపర్ స్టార్ కి ఇది ఎందుకు అసలైన మలుపు కానుందో చూద్దాం. పాతికేళ్ల నట ప్రస్థానంలో మహేష్ సోలో హీరోగా చేసినవి 28 సినిమాలే. వాటిలో ఒక్క రీమేక్ లేదు. పక్క భాషల నుంచి కథలు అద్దెకు తెచ్చుకుని సేఫ్ గేమ్ ఆడలేదు. హిందీ మార్కెట్ కోసం పాకులాడలేదు. ఆ మాటకొస్తే తనను కలిసిన ఎందరో బాలీవుడ్ మేకర్స్ కి సున్నితంగా నో చెప్పుకుంటూ వచ్చి ఓన్లీ తెలుగుతో గెలుస్తూ వచ్చాడు. ఇప్పుడు కోరుకున్న ఘడియ రానే వచ్చింది. ప్రపంచంలోని టాప్ క్లాస్ ఫిలిం మేకర్స్ సైతం ఎదురు చూస్తున్న ఎస్ఎస్ఎంబి 29 చేతికి దక్కింది. రాజమౌళి తన మరో కలల ప్రాజెక్టుకు మహేష్ బాబునే ఎంచుకున్నాడు. ఆర్ఆర్ఆర్ తో కేవలం పాటకు మాత్రమే ఆస్కార్ తెచ్చుకున్న జక్కన్న ఈసారి దర్శకత్వ అవార్డు వైపు గురి పెడుతున్నాడు. కేవలం ప్రీ లుక్ తోనే ప్రకంపనలు రేపుతున్నాడు. భారతీయ మూలాలు మర్చిపోకుండా తీసుకున్నది ఇండియానా జోన్స్ స్ఫూర్తినే అయినా మన నేటివిటీతో మన అడవి కథను గర్వంగా చూపించబోతున్నాడు. ఇప్పటిదాకా నార్త్ ని సీరియస్ గా తీసుకోని మహేష్ కు ఇప్పుడు ఏకంగా గ్లోబల్ గుర్తింపు రానుంది. నవంబర్ లో టీజర్ వస్తుందని రాజమౌళి సూచన ఇచ్చారు కాబట్టి ఫస్ట్ దర్శనం కోసం ఇంకో మూడు నెలలు ఎదురు చూడాల్సిందే. బాలనటుడిగా బుడిబుడి అడుగులు వేస్తూ, నాన్న కృష్ణతో కలిసి తెరను పంచుకుంటూ, అన్నయ్య రమేష్ విఫలమైన చోట తాను గెలవాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకుంటూ ఇన్ని మైలురాళ్ళు దాటి గెలవడం ఫ్యాన్స్ నిత్యం గుర్తు చేసుకుంటూ ఉంటారు. అభాగ్యులైన చిన్న పిల్లల ప్రాణాలు కాపాడుతూ, వివాదాలకు దూరంగా ఉంటూ మహేష్ సాగిస్తున్న ప్రస్థానం వంద సినిమాలను చేరుకుంటుందో లేదో కానీ వందేళ్ల పాటు గుర్తుండిపోయే ల్యాండ్ మార్క్ మూవీస్ అందించే హామీ ఇస్తోంది.

# ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్



గగన్ బాబు, కశికా కపూర్ హీరో, హీరోయిన్స్‌గా సత్యం రాజేష్, సాయి రోనక్ కీలక పాత్రలలో ఓ సినిమా రూపొందనుంది. ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోయే ఈ చిత్రాన్ని ఎకె. జంపన్న దర్శకత్వంలో గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం1గా తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. ఈ కొత్త చిత్రం ఆదివారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది.ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత సాహు గారపాటి క్లాప్ కొట్టగా, వివేక్ కూచిభట్ల కెమెరా స్విచాన్ చేశారు. దర్శకుడు ఎకె జంపన్నకి నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు స్క్రిప్ట్ అందచేశారు. ఫస్ట్‌షాట్‌కు వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.డైరెక్టర్ జంపన్న మాట్లాడుతూ,'నిర్మాత కోటేశ్వరరావుతో ఈ కథ చెప్పినప్పుడు ఈ సినిమా ఖచ్చితంగా తానే చేయాలని గోల్డెన్ ప్రొడక్షన్ బ్యానర్ పెట్టి నిర్మిస్తున్నారు. ఇదొక ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్. చాలా లేయర్స్ ఉంటాయి. అందరూ మాట్లాడుకునే విధంగా ఉంటుంది. త్వరలోనే షూటింగ్ మొదలు పెడతాం' అని అన్నారు. 'మా గోల్డెన్ ప్రొడక్షన్స్‌లో వస్తున్న ఫస్ట్ ఫిల్మ్ ఇది. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. అలాగే ప్రముఖ నటీనటులందరూ కథ నచ్చి ఇందులో నటించేందుకు అంగీకరించారు. అద్భుతమైన స్టోరీ ఇది. దేశం అంతా మాట్లాడుకునే విధంగా ఉంటుంది' అని నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు చెప్పారు. హీరో గగన్ మాట్లాడుతూ,'డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. అద్భుతమైన ఎమోషన్స్, వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్ చేస్తున్నాను. ఈ సినిమా కంప్లీట్‌గా మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. క్లైమాక్స్ అత్యద్భుతంగా ఉంటుంది. ఇది ప్యూర్ ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్' అని తెలిపారు. 'ఇందులో నటించే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఇలాంటి మాస్టర్ పీస్‌లో భాగంగా చాలా ఆనందంగా ఉంది' అని హీరోయిన్ కశికా కపూర్ చెప్పారు.

# ఫ్యాన్ వార్స్‌కు చెక్ పెట్టిన ఎన్టీఆర్



తమ హీరో గొప్ప అంటే తమ హీరో గొప్ప అనుకోవడం ఒక లెక్క. అవతలి హీరోలను కించపరచడమే పనిగా పెట్టుకోవడం ఇంకో లెక్క. సోషల్ మీడియా పుణ్యమా అని వీరాభిమానుల్లో చాలామంది రెండో పనికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. ఇద్దరు హీరోలు కలిసి ఓ సినిమా చేస్తే.. అవతలి హీరోను డీగ్రేడ్ చేయడమే ధ్యేయంగా పని చేస్తుంటారు. జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి చేసిన 'ఆర్ఆర్ఆర్' సినిమాలో ఎవరు హైలైట్ అయ్యారు.. ఎవరు మెయిన్ హీరో అనే విషయంలో ఏళ్ల తరబడి కొట్టుకుంటూనే ఉన్నారు. అది చాలదని తారక్.. బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న 'వార్-2' సినిమా విషయంలో కూడా ఇదే రచ్చ కొనసాగుతూ ఉంది.ఇక్కడ తారక్, హృతిక్ ఫ్యాన్స్ గొడవ పడినా ఒక అర్థం ఉందనుకోవచ్చు. కానీ తారక్ యాంటీ ఫ్యాన్స్ హృతిక్‌ను లేపుతూ, తారక్‌ను కించపరిచే ప్రయత్నం చేస్తుండడం గమనార్హం. వారితో తారక్ ఫ్యాన్స్‌కు గొడవ పడుతున్నారు. ఐతే ఈ అనవసర ఫ్యాన్ వార్స్ తారక్ దృష్టికి కూడా వచ్చాయేమో.. 'వార్-2' ప్రి రిలీజ్ ఈవెంట్లో ఈ అంశం మీద మాట్లాడాడు. 'వార్-2' నుంచి ఇటీవల రిలీజ్ చేసిన డ్యాన్స్ నంబర్లో ఎవరు హైలైట్ అయ్యారు అనే విషయంలో వాదనలు నడుస్తుండగా.. తారక్ వాటికి చెక్ పెట్టే ప్రయత్నం చేశాడు. ఈ పాటలో ఎవరు బాగా డ్యాన్స్ చేశారు అనే చర్చ అనవసరమని.. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ చర్చ అభిమానులను తప్పుదోవ పట్టించేదని తారక్ అన్నాడు. ఈ పాట ఇద్దరు బెస్ట్ డ్యాన్సర్స్ కలిసి చేసిన సాంగ్ అని.. దాన్ని ఎంజాయ్ చేయాలని.. వాదనలు అనవసరమని తారక్ స్పష్టం చేశాడు.

# 'మరొక్కసారి'.. ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ



నరేష్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ 'మరొక్కసారి'. సి.కె.ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై బి.చంద్రకాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం నితిన్ లింగుట్ల. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.ఈ మూవీకి భరత్ మాంచి రాజు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో మొత్తం ఆరు పాటలుం టాయి. ఈ పాటలను టాలీవుడ్ టాప్ సింగర్లు కార్తిక్, ప్రదీప్ కుమార్, దేవన్ ఏకాంబరం, జాస్సీ గిఫ్ట్ వంటి వారు పాటల్ని పాడారు. ఇప్పటికే పాటలకు సంబం ధించిన చిత్రీకరణ కూడా పూర్తయింది. అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్ మరింత అందాన్ని తీసుకు రాబోతోన్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, సిక్కిం, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో చిత్రీకరించారు.ఇంత వరకు ఏ ఇండియన్ సినిమా కూడా షూటింగ్ చేయనటువంటి గురుడోంగ్మార్ లేక్ వంటి ప్రదేశంలో ఈ ఈ సినిమా చిత్రీకరణ జరుపుకోవడం విశేషం.5,430 మీ. ఎత్తులో ఉండే గురుడోంగ్మార్ లేక్‌లో షూటింగ్ చేసిన మొట్టమొదటి ఇండియన్ మూవీగా ఈ చిత్రం నిలిచింది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఓ ఆహ్లాదకరమైన ప్రేమ కథను చూడబోతోన్నామని అర్థం అవుతోంది. త్వరలోనే చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు అని చిత్రయూనిట్ తెలిపింది. బ్రహ్మాజీ, సుదర్శన్, వెంకట్, వెంకట్ కారమాను, దివ్యవాణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరామెన్: రోహిత్ బచు, ఎడిటర్: చోటా కే ప్రసాద్.

# అందమైన ప్రేమకథ



ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో ఓ బ్యూటీఫుల్ లవ్‌స్టోరీ తెరకెక్కుతోంది. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కీర్తన నరేష్, టి.ఆర్.ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'కాగితం పడవలు' అనే టైటిల్ పెట్టారు. మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్ ఆడియన్స్‌ని కట్టిపడేసింది. 'చాలా దూరం వెళ్ళిపోయావు గోదావరి. నిన్ను ఎక్కడ వదిలేశానో అక్కడే నిలబడి ఉన్నాను రామ్' అనే డైలాగ్స్ ప్రేమకథలోని డెప్త్‌ని తెలియ జేస్తున్నాయి. తీరంలో ఓ జంట కలుసుకోవడం, విజువల్స్, నేపథ్య సంగీతం అన్నీ అద్భుతంగా ఉండటంతో సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచాయి. దర్శకుడు లవ్లీ ఎమోషన్స్, హృదయాన్ని తాకే కథ, అందమైన విజువల్స్‌తో ఈ చిత్రాన్ని మలిచినట్లు గ్లింప్స్ చెప్పకనే చెప్పింది. సోషల్ మీడియాలో గ్లింప్స్ వీడియో విస్తృతంగా షేర్ అవుతోంది. గ్లింప్స్ రానున్న ప్రమోషనల్ కంటెంట్ పై కూడా చాలా మంచి అంచనాలు పెంచింది. అలాగే ఇప్పటివరకు ఎన్నో ప్రేమకథలొచ్చాయి. వాటికి భిన్నంగా ప్రేక్షకుల మనసుల్ని హత్తుకునేలా ఈ ప్రేమకథ ఉంటుంది అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి రచన- దర్శకత్వం: ఎంజీఆర్ తుకారాం, సంగీతం : ఏఐఎస్ నౌఫల్ రాజా, డీవోపీ: రుద్రసాయి, జానా, ఎడిటర్: జెస్విన్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.హెమ బిందు, సాహిత్యం: రెహమాన్.



# క్రీడలు



## టిమ్ డేవిడ్ విధ్వంసం..





ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ మరోసారి బ్యాట్‌తో చెలరేగాడు. అంతర్జాతీయ టి20ల్లో సౌతాఫ్రికా జట్టుపై ఓ మ్యాచ్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన ఆసీస్ బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. దీంతో ఆసీస్ మాజీ ఆటగాడు డేవిడ్ వార్నర్ పేరిట ఉన్న 16 ఏళ్ల రికార్డ్‌ను అధిగమించాడు. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడు టి20ల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన తొలి టి20లో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా టీమ్ డేవిడ్ ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడిన టిమ్ డేవిడ్.. 52 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్స్‌ల సాయంతో 83 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. డెవిడ్ వార్నర్ 2009లో సౌతాఫ్రికాతో జరిగిన టి20 మ్యాచ్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. తాజా మ్యాచ్‌లో టిమ్ డెవిడ్ 8 సిక్స్‌లు బాది ఆ రికార్డు బద్దలుకొట్టాడు. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌటైంది. టిమ్ డెవిడ్(83)తో పాటు కామెరూన్ గ్రీన్(35) మాత్రమే రాణించాడు. సాఫారీ బౌలర్లలో క్వెన మఫకా నాలుగు వికెట్లు పడగొట్టగా.. కగిసో రబడా రెండు వికెట్లు దక్కించుకున్నాడు, లుంగి ఎన్‌గిడి, జార్జ్ లిండే, సెనురన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 161 పరుగులే చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లు సమష్టిగా రాణించడంతో లక్ష్యానికి 17 పరుగుల దూరంలో ఆగిపోయింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో ర్యాన్ రికెల్టన్ (71), ట్రిస్టన్ స్టబ్స్(37)లు మాత్రమే రాణించారు.

## సిరాజ్‌కు పట్టుదల ఎక్కువ..




ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత పేసర్ మహ్మద్ సిరాజ్ అదరగొట్టాడు. ముఖ్యంగా ఓవల్ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్ మ్యాచ్‌లో సిరాజ్ భారత్‌ను ఓటమి నుంచి కాపాడాడు. కాగా, ఐదో టెస్ట్‌లో 9 వికెట్లు పడగొట్టి.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. అంతేకాక.. సిరీస్ మొత్తంలో 23 వికెట్లు తీసి.. టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా సిరాజ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. పలువురు మాజీలు అతన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. తాజాగా పాకిస్థాన్ మాజీ బౌలర్ వసీం అక్రమ్ సిరాజ్‌ని ప్రశంసించారు. "సిరాజ్‌కు తపన, పట్టుదల ఎక్కువ. ఓవల్ టెస్ట్‌లో సిరాజ్ అద్భుతం చేశాడు. ఐదు టెస్టుల్లో కలిపి 186 ఓవర్లు బౌలింగ్ చేసి.. ఆఖరి రోజు వరకూ అదే ఉత్సాహంతో ఉండటం సామాన్యమైన విషయం కాదు. సిరాజ్ ఇకపై కేవలం సపోర్ట్ బౌలర్ కాదు. బుమ్రా లేని సమయంలో అతను భారత్ పేస్ ఎటాక్ ఓపెన్ చేస్తున్నాడు. ఐదో టెస్ట్‌లో బ్రూక్ క్యాచ్ వదిలేసినప్పటికీ.. సిరాజ్ ఏకాగ్రత కోల్పోలేదు. అది ఒక పోరాడ యోధుడి లక్షణం. నేను పనిలో ఉన్నప్పుడు క్రికెట్ పెద్దగా చూడను. కానీ, ఆఖరి రోజు ఆట చూసేందుకు మాత్రం టివికి అతుక్కుపోయాను" అని అక్రమ్ ఓ స్పోర్ట్స్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

## చరిత్ర సృష్టించిన టీమ్ డేవిడ్




ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ టీమ్ డేవిడ్ తన అద్భుతమైన ప్రదర్శనతో అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. సౌతాఫ్రికాతో ఆదివారం డార్విన్ వేదికగా జరిగిన మూడు టీ20ల సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఆయన ఆడిన ఇన్నింగ్స్ కేవలం ఆసీస్ జట్టుకు విజయాన్ని అందించడమే కాదు, వ్యక్తిగత రికార్డులను కూడా కొత్త ఎత్తుకు చేర్చింది. ముఖ్యంగా, ఒక అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టుపై అత్యధిక సిక్స్‌లు బాదిన ఆస్ట్రేలియా ఆటగాడిగా తన పేరు చరిత్రలో నిలిపాడు. ఈ క్రమంలో టీమ్ డేవిడ్, ఆస్ట్రేలియా మాజీ డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ పేరిట ఉన్న 16 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. 2009లో వార్నర్ సౌతాఫ్రికాపై ఆడిన మ్యాచ్‌లో ఎక్కువ సిక్స్‌లు బాదిన రికార్డు అప్పటి వరకు ఎవరికీ అందని లక్ష్యంగా ఉండేది. అయితే, ఈసారి టీమ్ డేవిడ్ తన అగ్నిపర్వతం లాంటి బ్యాటింగ్‌తో ఆ రికార్డును చిదిమేశాడు. ఆయన కేవలం సిక్స్‌లు మాత్రమే కాకుండా, ఫోర్లతో కూడా ఇన్నింగ్స్‌ను రుచికరంగా మలిచాడు. 52 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్స్‌లతో 83 పరుగులు సాధించి, తన విధ్వంసక ఆటతీరును మరోసారి రుజువు చేశాడు. ఈ మ్యాచ్‌లో టీమ్ డేవిడ్ 52 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్స్‌లతో 83 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే అతను వార్నర్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. డేవిడ్ వార్నర్ 2009లో సౌతాఫ్రికాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. తాజా మ్యాచ్‌లో టీమ్ డేవిడ్ 8 సిక్స్‌లు కొట్టడం ద్వారా ఆ రికార్డ్‌ను అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌటైంది. టీమ్ డేవిడ్(83)తో పాటు కామెరూన్ గ్రీన్(13 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 35) మాత్రమే రాణించారు.

## కోహ్లీ, రోహిత్ భవిష్యత్తుపై గంగూలీ కీలక వ్యాఖ్యలు



టీమిండియా సీనియర్ స్టార్లు విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌కి గుడ్‌బై చెబుతారా అనే సందేహం క్రికెట్ వర్గాల్లో తిరుగుతోంది. ఈ నేపథ్యంలో మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్పందించారు. అతని అభిప్రాయం ఏంటంటే - ఫామ్ ఉంటే ప్లేయర్‌ను ఎత్తేసే అవసరం లేదు. ఇటీవల ఓ క్రికెట్ కార్యక్రమంలో గంగూలీ మాట్లాడుతూ, ఎవరైతే బాగా ఆడతారో వారే జట్టులో ఉండాలి. ఫామ్ ఉన్నవాళ్లను వదలకూడదు అన్నారు. వన్డేల్లో కోహ్లీ, రోహిత్‌ల రికార్డులు చూసి ఎవ్వరూ విస్మయం చెందకుండా ఉండలేరు. విరాట్ కోహ్లీ గొప్ప బ్యాట్స్‌మన్. వన్డేల్లో అతని గణాంకాలు అద్భుతంగా ఉన్నాయి. రోహిత్ శర్మ కూడా పరిమిత ఓవర్లలో పర్ఫెక్ట్ ఆటగాడు, అని గంగూలీ చెప్పాడు. ఇటీవల వార్తల ప్రకారం, ఈ అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తరువాత వీరిద్దరూ క్రికెట్‌కి వీడ్కోలు చెబుతారనే ఊహాగానాలు చెలరేగాయి. ఈ వార్తలపై స్పందించిన గంగూలీ, ఇలాంటి రిటైర్మెంట్ గాసిప్‌లపై నాకు ఎలాంటి అధికారిక సమాచారం లేదు, అని తేల్చి చెప్పారు. ఆ సిరీస్ అక్టోబర్ 19 నుంచి పెర్త్, అడిలైడ్, సిడ్నీలో జరగనుంది. ఇది వాస్తవంగా వీరి చివరి వన్డే సిరీస్ అవుతుందా అన్నది ఇంకా అనుమానంగా ఉంది. కేవలం సీనియర్ల భవిష్యత్తుపైనే కాకుండా, భారత జట్టు భవిష్యత్తుపై కూడా గంగూలీ ఆశాభావం వ్యక్తం చేశాడు. భారత్ ఇప్పుడు బలంగా ఉంది. టీమిండియా ప్రస్తుతం మంచి విశ్రాంతి తీసుకుంది. ఐపీఎల్, టెస్ట్ సిరీస్ తర్వాత ఇప్పుడు పూర్తి ఫోకస్ వైట్ బాల్ క్రికెట్ మీదే, అని గంగూలీ వివరించారు. సెప్టెంబర్ 9 నుంచి దుబాయ్‌లో ప్రారంభమయ్యే టీ20 ఆసియా కప్ గురించి మాట్లాడుతూ, అక్కడి పిచ్‌లు భారత్‌కు అనుకూలంగా ఉంటాయి. మన జట్టును ఓడించడం అంత తేలిక కాదు అని విశ్లేషించాడు.

## గౌతమ్ గంభీర్ వల్లే ఈ విజయం



టీమిండియా-ఇంగ్లండ్ మధ్య జరిగిన ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీ చివరి మ్యాచ్ నిజంగా క్రికెట్ అభిమానులకు మరపురాని అనుభవం ఇచ్చింది. ముఖ్యంగా, కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్ నాయకత్వం ఈ విజయానికి కీలకమైంది. సిరీస్ ప్రారంభానికి ముందే గంభీర్ తన జట్టుపై నమ్మకం ఉంచుతూ, 'ఇది యంగ్ టీమ్ కాదు.. గన్ టీమ్' అని వ్యాఖ్యానించాడు. అంటే, ఈ జట్టులో అనుభవం, నైపుణ్యం, ఆత్మవిశ్వాసం అన్నీ ఉన్నాయని ఆయన అప్పుడే సూచించారు. ఆ మాటలను నిజం చేస్తూ, చివరి టెస్ట్‌లో ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఓవల్ మైదానంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఇంగ్లండ్ జట్టును 6 పరుగుల తేడాతో ఓడించడం టీమిండియాకు చిన్న విషయం కాదు. చివరి సెషన్‌లో ఇంగ్లండ్ గెలుపు దిశగా దూసుకుపోతున్న సమయంలో, భారత బౌలర్లు అసాధారణ ప్రతిభ కనబరిచి మ్యాచ్‌ను తిప్పి పెట్టారు. ముఖ్యంగా, ఫీల్డింగ్‌లో చురుకుదనం, బౌలర్ల మధ్య సమన్వయం, బ్యాటర్ల ప్రతిఘటన - ఇవన్నీ కలిసి విజయానికి దారితీశాయి. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ ఈ విజయానికి గౌతమ్ గంభీర్ 'నెవర్ గివప్' అప్రోచ్‌నే కారణమని పేర్కొన్నాడు. గంభీర్ ఆటగాళ్లను ఎప్పుడూ చివరి బంతి వరకు పోరాడమని ప్రోత్సహించాడని నాయర్ చెప్పాడు. ఇదే మైండ్‌సెట్‌తో ఆటగాళ్లు ప్రెషర్‌ను తట్టుకుని చివరికి విజయం సాధించగలిగారు. ఈ మ్యాచ్‌తో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2027 ఎడిషన్‌కు శ్రీకారం చుట్టబడింది. మొదటి మ్యాచ్‌లోనే ఇంత ఘన విజయం సాధించడం భారత జట్టుకు మానసిక ఉత్సాహం కలిగించింది. సిరీస్ మొత్తాన్ని 2-2తో సమం చేయడం, చివరి మ్యాచ్‌ను గెలుచుకోవడం - ఇవన్నీ టీమిండియా ప్రతిభ, పట్టుదల, వ్యూహాత్మక నైపుణ్యం ఎంత ఉన్నతస్థాయిలో ఉందో రుజువు చేశాయి.


## రోహిత్ టాలెంట్ విషయంలో నేనూ పొరపడ్డా..



నిల్చొని అలవోకగా సిక్స్ కొట్టడంలో రోహిత్ శర్మకు తిరుగులేదు. బంతిని ఎదుర్కొనేటప్పుడు మిగతా బ్యాటర్ల కంటే ఓ సెకను ముందే అంచనా వేసి షాట్లు బాదేస్తాడు. బౌలింగ్‌లోనూ అడపాదడపా సత్తా చాటాడు. ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్న రోహిత్ ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక అవుతాడా? లేదా? రెండేళ్ల తర్వాత రానున్న వన్డే ప్రపంచకప్‌లో ఆడతాడా? అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఈలోగానే వన్డే కెరీర్‌కు ముగింపు పలుకుతాడనే రూమర్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలో రోహిత్ అద్భుత టాలెంట్ గురించి చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ ఓ కార్యక్రమంలో మాట్లాడారు. 12 ఏళ్ల వయసులో రోహిత్‌ను తన అకాడమీలో చేర్చుకున్నట్లు వెల్లడించారు. అతడి టాలెంట్ విషయంలో పొరబడినట్లు దినేశ్ తెలిపారు. "తొలుత రోహిత్‌ను ఓ బౌలర్‌గానే చూశా. అప్పుడు అతడి వయసు 12 ఏళ్లు. మా అకాడమీపైనే మ్యాచ్ ఆడాడు. రోహిత్ ఆటను చూశాక.. అతడి అంకుల్‌ను కలిశా. రోహిత్‌ను నా స్కూల్‌లో చేర్పించమని అడిగా. నేను 1995లో అకాడమీ ప్రారంభించా. రోహిత్‌ను చూసింది 1999లో. ఆ ఏడాదే అడ్మిషన్ తీసుకున్నాడు. అప్పుడు అండర్ -14 మ్యాచులు ఆడాడు. ప్రాక్టీస్ సమయంలో నేను అతడితో ఎక్కువగా బౌలింగ్ చేయించేవాడిని. మరుసటి సంవత్సరం రోహిత్ 8వ తరగతికి వెళ్లాడు. నేను మాత్రం అండర్ -16, అండర్ -14 జట్లలో ఆడించాలని బలంగా కోరుకున్నా. ఓ రోజు నేను స్కూల్‌లోకి అడుగు పెట్టే సమయానికి ఓ కుర్రాడు బ్యాటింగ్‌లో అదరగొట్టేస్తున్నాడు. అతడి బ్యాట్ చాలా స్ట్రెయిట్‌గా వచ్చింది. బాగా ఆడాడు. అయితే, ఆ బ్యాటర్ రోహిత్ శర్మ అని అనుకోలేదు. లోపలికి వెళ్లి రోహిత్‌ను ఓ మాట అడిగా. నువ్వు బ్యాటింగ్ చేస్తావా? అని అడిగితే చేస్తానని చెప్పాడు. నెట్స్‌లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించా. అప్పటి వరకు నేనెప్పుడూ రోహిత్‌తో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయించలేదు. ఆ విషయంలో నాదే పొరపాటు" అని దినేశ్ తెలిపారు.




# ఆరోగ్యం




## డ్రాగన్ ఫ్రూట్ వీళ్లకు వెరీ డేంజర్..!



పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. పండ్లు తీసుకోవడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. ఇటీవలి కాలంలో ఫ్రూట్ డైట్ చాలా పాపులర్ అవుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రతి చోట అన్ని రకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. ఆరోగ్యకరమైన పండ్లలో ఎర్రగా కనిపించే ఈ పండు తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. అయితే, కొందరు మాత్రం డ్రాగన్ ఫ్రూట్ పొరపాటున కూడా తినకూడదని అంటున్నారు. అలెర్జీ సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తింటే దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను కలిగిస్తుంది.అలెర్జీ సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తింటే దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను కలిగిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది ఉబ్బరం, గ్యాస్, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి.డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది ఉబ్బరం, గ్యాస్, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి. కడుపు సంబంధించిన సమస్యలు ఉన్నవారి డ్రాగన్ ఫ్రూట్ తింటే కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు వస్తాయి.డ్రాగన్ ఫ్రూట్‌లో ఉన్న సహజ చక్కెరలు ఉన్నందున డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.డ్రాగన్ ఫ్రూట్‌లో ఉన్న సహజ చక్కెరలు ఉన్నందున డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఇప్పటికే కొన్ని సమస్యలకు మెడికేషన్ తీసుకొంటున్నవారు డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవద్దు. ఇది వారి రక్తాన్ని పలుచన చేస్తుంది.ఇప్పటికే కొన్ని సమస్యలకు మెడికేషన్ తీసుకొంటున్నవారు డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవద్దు. ఇది వారి రక్తాన్ని పలుచన చేస్తుంది. గట్ సమస్యలు ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తింటే ఇందులో అధిక ఫైబర్, చెక్కరలు కారణంగా గట్ బాక్టీరియాలో మార్పులు, అసౌకర్యం కలగవచ్చు. అంతేకాదు..కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా డ్రాగన్ ఫ్రూట్ తినవద్దు. ఇందులో అధిక ఫైబర్, పొటాషియం కంటెంట్ వ్యాధిని మరింత పెంచవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌లో కేలరీలు, చక్కెర అధికంగా ఉన్నందున అధిక బరువు సమస్య ఉన్నవారు వీటికి దూరంగా ఉండండి. లేదంటే సమస్య పెరుగుతుంది.

## అశ్వగంధతో సర్వరోగాలకు చెక్..!



బరువు తగ్గడం ఒక సవాలు అని మీరు అనుకుంటే, బరువు తగ్గేందుకు కష్టపడుతున్న వారికి ఇది ఒక అద్భుత ఔషధంగా పనిచేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం.. అశ్వగంధ అడాప్టోజెనిక్ లక్షణాలు శరీరం ఒత్తిడికి బాగా అనుగుణంగా ప్రశాంతత, సడలింపు భావాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. అశ్వగంధ తీసుకున్న వారిలో ఒత్తిడి స్థాయిలు, ఆందోళన లక్షణాలను గణనీయంగా తగ్గిస్తుందని పలు పరిశోధనలు వెల్లడించాయి. ప్రతి భారతీయ వంటగదిలో పసుపు ఒక ముఖ్యమైన పదార్థం. దీనిని సాధారణంగా మంటను తగ్గించడానికి, జీర్ణక్రియకు మద్దతు ఇవ్వడానికి ఉపయోగిస్తారు. అదేవిధంగా, అల్లం జీవక్రియను మెరుగుపరచడానికి, కడుపును శాంతపరచడానికి ఉపయోగించబడుతుంది. అలాంటిదే ప్రసిద్ధ అశ్వగంధ.. ఇది ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగిస్తారు. బరువు తగ్గడం ఒక సవాలు అని మీరు అనుకుంటే, బరువు తగ్గేందుకు కష్టపడుతున్న వారికి ఇది ఒక అద్భుత ఔషధంగా పనిచేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం.. అశ్వగంధ అడాప్టోజెనిక్ లక్షణాలు శరీరం ఒత్తిడికి బాగా అనుగుణంగా ప్రశాంతత, సడలింపు భావాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. అశ్వగంధ తీసుకున్న వారిలో ఒత్తిడి స్థాయిలు, ఆందోళన లక్షణాలను గణనీయంగా తగ్గిస్తుందని పలు పరిశోధనలు వెల్లడించాయి. అశ్వగంధ జ్ఞాపకశక్తి, శ్రద్ధ, సమాచార ప్రాసెసింగ్‌ను మెరుగుపరచడం ద్వారా హెర్బ్ అభిజ్ఞా పనితీరుకు మద్దతు ఇస్తుంది. అశ్వగంధ రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయిలు, ట్రైగ్లిజరైడ్స్ తగ్గించడంలో కూడా సహాయపడుతుందని అంటున్నారు నిపుణులు. ఇది శరీరంలో కొవ్వు శాతాన్ని, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి కండరాల శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అశ్వగంధను క్రమం తప్పకుండా తీసుకునే స్త్రీలు మెరుగైన హార్మోన్ స్థాయిలు, రుతువిరతి లక్షణాలను తగ్గుదల ఉండదు. అశ్వగంధ సంతానం లేని పురుషులలో పునరుత్పత్తి హార్మోన్ స్థాయిలను తిరిగి సమతుల్యం చేయడం ద్వారా స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరుస్తుంది.

## బత్తాయి జ్యూస్‌తో బోలెడన్నీ లాభాలు..


మొసాంబి రసంలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడానికి, అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. మొసాంబి రసంలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దాంతో కడుపు నిండిన అనుభూతిని కలిగించడానికి సహాయపడుతుంది. ఇది బరువు తగ్గించే ఆహారానికి గొప్ప అదనంగా ఉంటుంది. బత్తాయి జ్యూస్‌ని క్రమం తప్పకుండా తాగడం వల్ల అజీర్ణ సమస్యలు, ప్రేగు కదలికలు, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.వర్షాకాలంలో బత్తాయిలను తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. జ్యూస్ గా లేదా పండును నేరుగానైనా తీసుకోవచ్చు. బత్తాయిలో విటమిన్ సీ, ఫాస్పరస్, పొటాషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వర్షాకాలం సీజనల్ గా కొన్ని అనారోగ్య సమస్యలు వస్తాయి. కాబట్టి ఈ జ్యూస్ ను తీసుకోవటం వల్ల హానికరమైన ఇన్ఫెక్షన్ల నుంచి మీ శరీరాన్ని రక్షించడంలో సహాయం చేస్తుంది.బత్తాయి జ్యూస్‌ని క్రమం తప్పకుండా తాగడం వల్ల అజీర్ణ సమస్యలు, ప్రేగు కదలికలు, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. విసర్జన వ్యవస్థలో ఉన్న టాక్సిన్స్ తొలగించడానికి బత్తాయి జ్యూస్ సహాయం చేస్తుంది. విరేచనాలు, వాంతులు, వికారాన్ని కూడా తగ్గిస్తాయి. బత్తాయి జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉండటంతో కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. బత్తాయి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మీ రక్తపోటును తగ్గించడంలో కూడా సహాయం చేస్తుంది. హృదయ సంబంధ వ్యాధుల బారిన పడకుండా మిమ్మల్ని కాపాడుతుంది. మొసాంబి రసంలోని విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వృద్ధాప్య సంకేతాలను తగ్గించడం, కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడం, పర్యావరణ కారకాల వల్ల చర్మం దెబ్బతినకుండా నిరోధించడం ద్వారా ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడానికి సహాయపడతాయి. మొసాంబి రసంలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడానికి, అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

## వైట్ రైస్, బ్రౌన్ రైస్.. రెండింటిలో ఏది మంచిది..?



బ్రౌన్, వైట్ రైస్ రెండూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ ప్రతి వ్యక్తి తమ శరీర అవసరాలకు అనుగుణంగా దీనిని తీసుకోవాలి. బియ్యం భారతీయ ఆహారంలో ముఖ్యమైన భాగం. భారతీయులకే ఇదే ప్రధాన ఆహారం. కొంతమందికి ప్లేట్‌లో ఎన్ని ఉన్నా.. అన్నం లేకపోతే కడుపు నిండదు. అన్నంలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇది సులభంగా జీర్ణమవుతుంది. బియ్యంలోనే అనే రకాల బియ్యం ఉన్నాయి. వాటిని ఆకృతి, పరిమాణం, ఉపయోగం ఆధారంగా విభజించారు. బియ్యం ఎక్కువగా తెలుపు, గోధుమ రంగులో ఉంటుంది. బ్రౌన్ రైస్ తెల్ల బియ్యం కంటే ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. వైట్ రైస్, బ్రౌన్ రైస్ రెండింటికీ వాటి స్వంత విభిన్న ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇందులో ఊక, ఎండోస్పెర్మ్ ఉన్నాయి. ఫైబర్, విటమిన్లు, ఖనిజాల పరంగా ఇది తెల్ల బియ్యం కంటే ఎక్కువ పోషకమైనది. బ్రౌన్ రైస్‌లో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు, రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో తెల్ల బియ్యం కంటే మాంగనీస్, సెలీనియం, మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో తెల్ల బియ్యం కంటే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అందువల్ల డయాబెటిస్, ప్రీ-డయాబెటిస్ రోగులు దీనిని తినడం సరైనది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. అధిక ఫైబర్ ఆహారాలు తినమని సూచించే వ్యక్తులకు బ్రౌన్ రైస్ కూడా ఉత్తమ ఎంపిక. దీంతో పాటు కొంతమంది బ్రౌన్ రైస్ తినకుండా ఉండాలి. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది.. కాబట్టి ×దీూ వ్యాధి వంటి జీర్ణ రుగ్మతలను పెంచుతుందని నిపుణులు అంటున్నారు. ఫైటిక్ యాసిడ్, ఐరన్, జింక్ వంటి కొన్ని ఖనిజాల శోషణను నిరోధిస్తుంది. అందువల్ల శరీరంలో ఐరన్, జింక్ లోపం ఉంటే దానిని నివారించాలి. వైట్ రైస్ తయారు చేసేటప్పుడు.. ఊక దాని నుండి తొలగిస్తారు. దీని కారణంగా దీంట్లో ఖాళీ కేలరీలు ఉంటాయి. కానీ దీని తరువాత కూడా మంచి శక్తికి మూలం. మంచి పోషకాలతో సమతుల్య ఆహారంలో భాగం అవుతుంది. తెల్ల బియ్యం సాధారణంగా బ్రౌన్ రైస్ కంటే జీర్ణం కావడం సులభం. కడుపు నొప్పి లేదా దానికి సంబంధించిన ఏదైనా సమస్యకు ఇది మంచి ఎంపిక కావచ్చు. తెల్ల బియ్యంలో గ్లైసెమిక్ సూచిక ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది శక్తికి మంచి వనరుగా పేరుగాంచింది. తెల్ల బియ్యం యొక్క గ్లైసెమిక్ సూచిక ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో షుగర్ ఉన్నవాళ్లు దీనిని తినకపోవడం బెటర్. బ్రౌన్ రైస్ కంటే తెల్ల బియ్యం జీర్ణం కావడం సులభం. అటువంటి పరిస్థితిలో, బలహీనమైన జీర్ణక్రియ లేదా జీర్ణ సమస్యలు ఉన్న సందర్భంలో దీనిని తినడం సరైనది. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు ఉంటాయి. ఇది బరువు పెరగడానికి కారణమవుతుంది. కాబట్టి బరువు తగ్గానుకునేవారు దీనిని తినకూడదు. బ్రౌన్ -వైట్ రైస్ రెండూ వివిధ మార్గాల్లో ఆరోగ్యానికి ప్రయోజనకరంగా, హానికరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. బ్రౌన్ రైస్ మొత్తం మీద మెరుగైన ఎంపిక. ఎందుకంటే ఇందులో ఎక్కువ ఫైబర్, పోషకాలు ఉంటాయి. కానీ అథ్లెట్లకు లేదా జీర్ణశయాంతర సమస్యలు ఉన్నవారికి తెల్ల బియ్యం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కాకుండా ప్రతి వ్యక్తి శరీర అవసరాలు, వైద్య పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. దాని ఆధారంగా వీటిని తినాలి.

## ఉదయాన్నే బొప్పాయి తింటున్నారా..?



ఎందుకంటే బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మీ శరీరంలో వాపుని తగ్గిస్తాయి. తద్వారా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎవరైతే మొలల వ్యాధితో బాధపడుతున్నారో వారికి బొప్పాయి పండు ఒక వరం. బొప్పాయిలో ఉండే ఫైబర్ మొలలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రతిరోజు ఉదయం లేవగానే బొప్పాయి పండు తింటే మీ లివర్ కు చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. బొప్పాయి పండు మీ లివర్ ను డిటాక్సిఫై చేసేందుకు ఉపయోగపడుతుంది. మలబద్ధకంతో బాధపడుతున్నారు వారికి బొప్పాయి పండు ఒక వరం అనే చెప్పవచ్చు. బొప్పాయి పండు తింటే ఇందులోని ఫైబర్ వల్ల పేగుల్లో కదలికలు జరిగి మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. షుగర్ వ్యాధిగ్రస్తులు తినగలిగే పండ్లలో బొప్పాయి ఒకటి. బొప్పాయి పండులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే డయాబెటిస్ ఉన్నవారు సైతం ఈ పండును తినవచ్చు. బొప్పాయి పండులో పెద్ద మొత్తంలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలోని కొలెస్ట్రాల్ ను తొలగించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే ఫైబర్ మీ కొవ్వును కరిగించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తంలో ఉండే సోడియం నిలువలను తగ్గిస్తుంది. ఇలా చేయడం ద్వారా బ్లడ్ ప్రెషర్ కంట్రోల్ అవుతుంది. బొప్పాయి పండును తినడం వల్ల థైరాయిడ్ సమస్య నుంచి బయటపడవచ్చు. ముఖ్యంగా హైపర్ థైరాయిడిజం తగ్గించుకునే అవకాశం లభిస్తుంది. బొప్పాయి పండును మీరు తినడం వల్ల మోకాళ్ల నొప్పుల నుంచి కూడా బయటపడవచ్చు. ఎందుకంటే బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మీ శరీరంలో వాపుని తగ్గిస్తాయి. తద్వారా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎవరైతే మొలల వ్యాధితో బాధపడుతున్నారో వారికి బొప్పాయి పండు ఒక వరం. బొప్పాయిలో ఉండే ఫైబర్ మొలలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే కొందరూ బొప్పాయి ఖాళీ కడుపుతో తినొద్దని చెబుతారు. బొప్పాయిలో పపైన్ అనే ప్రత్యేక ఎంజైమ్ ఉంటుంది. ఇది కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండులో ఎంజైమ్‌లు బీటా-కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కాలేయం ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. శరీరం డీటాక్స్ ప్రక్రియ ఉదయం పూట చాలా చురుగ్గా ఉంటుంది. బొప్పాయి ఈ ప్రక్రియలో సహాయపడుతుంది.



# వ్యాపారం




## తగ్గిన బంగారం ధరలు..



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళు న్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 8 వేలు దాటింది.. ఈ క్రమంలోనే.. బంగారం ధరలు తాజాగా తగ్గాయి.. ఆగస్టు 11 సోమవారం ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం ధర పది గ్రాములపై రూ.760 మేర ధర తగ్గింది.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.760 మేర ధర తగ్గి.. రూ.1,02,280 గా ఉంది..22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.700 మేర ధర తగ్గి.. రూ.93,750 కి చేరుకుంది.వెండి కిలో ధర రూ.1,17000 లుగా ఉంది. సిల్వర్ ధర స్థిరంగా కొనసాగుతోంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,02,280 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,750 ఉంది. కిలో వెండి ధర రూ.1,27,000 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,27,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,430, 22 క్యారెట్ల ధర రూ.93,900 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,17,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 ఉంది. వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,280 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,750 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,27,000 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.

## చిన్న పరిశ్రమలకు శరాఘాతం



భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)లకు శరఘాతంగా మారాయి. యూఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్ఎంఈ ఎగుమతి దారులు తీవ్ర ఆందోళనకు గురవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) పేర్కొంది. "ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురుదెబ్బ. యూఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 30-35 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది' అని ఎఫ్ఐఈఓ డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. "ఎంఎస్ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ అధిక సుంకాలతో దేశీయ ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్‌లను వెతుక్కోవాల్సి ఉంటుంది." అని అజయ్ సహాయ్ పేర్కొన్నారు. యూఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్ఎంఈలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఈ వారం 4 కొత్త ఐపీఓలు




ఈ వారం మార్కెట్‌లోకి నాలుగు కొత్త తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లు రానున్నాయి. ప్రధాన విభాగంలో పటేల్ రిటెయిల్, శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్, రీగల్ రీసోర్సెస్, బ్లూస్టోన్ జువెలరీ అండ్ లైఫ్‌స్టైల్ కంపెనీలు నిధులు సమీకరించనున్నాయి.గత వారం ప్రారంభమైన జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, ఆల్ టైమ్ ప్లాస్టిక్స్ ఐపీఓలు నేడు ముగియనున్నాయి. ఇక గత వారం ఐపీఓలు ముగించుకున్న నాలెడ్జ్ రియాల్టీ ట్రస్ట్, హైవే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌లు ఎక్స్ఛేంజీల్లో అరంగేట్రం చేయనున్నాయి.సూపర్‌మార్కెట్ స్టోర్లు నిర్వహించే పటేల్ రిటెయిల్ ఐపీఓ ఆగస్టు 19న ప్రారంభమై 21న ముగియనుంది. ఇష్యూలో భాగంగా 85.18 లక్షల తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్‌లో 10.02 లక్షల షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. ఈ ఐపీఓ పరిమాణం రూ.250- 300 కోట్లుగా ఉండొచ్చని మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి. షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సొల్యూషన్స్ అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓ 19న ప్రారంభమై 21న ముగుస్తుంది. పూర్తిగా తాజా షేర్ల ఇష్యూ అయిన ఈ ఐపీఓలో కంపెనీ 1.63 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది.బ్లూస్టోన్ జువెలరీ అండ్ లైఫ్‌స్టైల్ ఐపీఓ 11న ప్రారంభమై 13న ముగుస్తుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.492-517 నిర్ణయించారు. కంపెనీ ఐపీఓ ద్వారా రూ.1540.65 కోట్లు సమీకరించనుంది. రిటెయిల్ మదుపర్లు కనీసం 29 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ః రీగల్ రీసోర్సెస్ ఐపీఓ 12న ప్రారంభమై 14న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.96-102 నిర్ణయించారు. రిటెయిల్ మదుపర్లు కనీసం 144 షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి. కంపెనీ ఐపీఓ ద్వారా రూ.306 కోట్లు సమీకరించనుంది. ఐపీఓకు రావడానికి ముందు నిధులు సమీకరించనున్నట్లు భారత్‌పే సీఈఓ నళిన్ నేగి పేర్కొన్నారు. అయితే మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఐపీఓకు వస్తామని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఐపీఓ ఉండకపోవచ్చని స్పష్టం చేశారు. ఉద్యోగుల స్టాక్ ఓనర్‌షిప్ ప్రణాళికను మినహాయించిన తర్వాత నిర్వహణ లాభాన్ని కంపెనీ ప్రకటించిన విషయం తెలిసిందే.

## కొత్త రూల్స్ తీసుకొచ్చిన RBI..

## ఇకపై ఆ డబ్బులు పొందడం ఈజీ!




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరణించిన కస్టమర్ల బ్యాంకు ఖాతాలు, లాకర్లపై క్లెయిమ్‌లను సులభతరం చేసే కొత్త నియమాలను ప్రతిపాదించింది. నామినీలు లేదా చట్టపరమైన వారసులు క్లెయిమ్‌ల ను సులభం గా దాఖలు చేయడానికి ప్రామాణిక ఫారమ్‌లు అందుబాటులో ఉంటాయి. మరణించిన కస్టమర్ల బ్యాంకు ఖాతాలు, లాకర్లపై క్లెయిమ్‌లను సులభంగా, వేగంగా పరిష్కరించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నియమాలను ప్రతిపాదించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ తాజాగా ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఆగస్టు 27 నాటికి దీనిపై ప్రజల అభిప్రాయాన్ని ఆహ్వానించింది. ఈ ప్రతిపాదన ప్రకారం.. బ్యాంకులు నామినీలు లేదా చట్టపరమైన వారసుల నుండి క్లెయిమ్‌లు, సంబంధిత పత్రాలను స్వీకరించడానికి ప్రామాణిక ఫారమ్‌లను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ఫారమ్‌లు అన్ని బ్యాంకు శాఖలలో, వారి వెబ్‌సైట్‌లలో అవసరమైన పత్రాల జాబితా, క్లెయిమ్ పరిష్కారం కోసం దశలవారీ విధానంతో పాటు అందుబాటులో ఉంటాయి. డిపాజిట్ ఖాతా లేదా లాకర్‌లో నామినీ పేరు ఉంటే, వారు క్లెయిమ్ ఫారమ్, మరణించిన కస్టమర్ మరణ ధృవీకరణ పత్రం, వారి స్వంత గుర్తింపు, చిరునామా రుజువును సమర్పించాల్సి ఉంటుందని సర్క్యులర్ పేర్కొంది. నామినేషన్ వేయని సందర్భాల్లో చట్టపరమైన వారసులకు అసౌకర్యం కలగకుండా ఉండటానికి బ్యాంకులు సరళీకృత విధానాన్ని అనుసరించాలి. బ్యాంకులు కనీసం రూ.15 లక్షల క్లెయిమ్ పరిమితిని నిర్ణయించాలి. ఈ పరిమితి వరకు ఉన్న క్లెయిమ్‌లకు ఇండెమ్నిటీ బాండ్, ఇతర చట్టపరమైన వారసుల నుండి నో-అబ్జెక్షన్ లెటర్ వంటి పత్రాలు అవసరం. అధిక క్లెయిమ్ మొత్తాల కోసం, వారసత్వ ధృవీకరణ పత్రం లేదా చట్టపరమైన వారసుడి ధృవీకరణ పత్రం వంటి అదనపు చట్టపరమైన పత్రాలు అవసరం. =దీ× కూడా పరిష్కారం కోసం స్పష్టమైన కాలక్రమాన్ని నిర్దేశించింది. బ్యాంకులు అవసరమైన అన్ని పత్రాలను స్వీకరించిన 15 క్యాలెండర్ రోజులలోపు ప్రక్రియను పూర్తి చేయాలి. లాకర్లు లేదా వస్తువులను సురక్షితంగా ఉంచినట్లయితే, బ్యాంకులు 15 రోజులలోపు వస్తువుల జాబితాను తీసుకోవడానికి తేదీని నిర్ణయించడానికి ఒక కమ్యూనికేషన్‌ను కూడా జారీ చేయాలి. బ్యాంకులు తమ సొంత తప్పు కారణంగా గడువుకు మించి డిపాజిట్ సంబంధిత క్లెయిమ్‌లను పరిష్కరించడంలో ఆలస్యం చేస్తే, ఆ ఆలస్య కాలానికి వారు వడ్డీ రూపంలో పరిహారం చెల్లించాల్సి ఉంటుంది - ప్రస్తుత బ్యాంక్ రేటు కంటే తక్కువ కాకుండా సంవత్సరానికి 4 శాతం అదనంగా - లాకర్లు లేదా సేఫ్ కస్టడీలో ఉన్న వస్తువుల విషయంలో ఆలస్యమైన ప్రతి రోజుకు పరిహారం రూ.5,000 చెల్లించాలి.

## మారుతి కార్ల భద్రతపై కీలక ముందడుగు



భారతదేశపు అగ్రగామి కార్ల తయారీదారు మారుతి సుజుకి భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా, కంపెనీ నెక్సా మరియు అరీనా సెగ్మెంట్లకు సంబంధించి అధునాతన భద్రతా ఫీచర్లను తీసుకొచ్చింది. ముఖ్యంగా, వారి తాజా డిజైర్ మోడల్ దీవీజాక్రా నుంచి 5-స్టార్ రేటింగ్‌ను సొంతం చేసుకోవడం గర్వకారణం. ఇది భారతదేశంలో అతి మొదటి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందిన సెడాన్‌గా నిలిచింది.నెక్సా రిటైల్ చానెల్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మారుతి రెండు సేఫ్టీ ఇనిషియేటివ్‌లను లాంచ్ చేసింది ‚ 'నెక్సా సేఫ్టీ షీల్డ్' మరియు 'అరీనా సేఫ్టీ షీల్డ్'. ఈ సందర్భంగా మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, 'వాహన భద్రతకు కంపెనీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోంది. కొత్త నిబంధనలు రావడానికి ముందే మేము చర్యలు చేపట్టాం,' అని తెలిపారు. ఇప్పటికే 14 మోడళ్లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను స్టాండర్డ్‌గా అందిస్తోంది మారుతి. దీనితో పాటు ఈఎస్‌పీ (ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్), హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీఎస్ విత్ ఈబీడీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు వంటి కీలక భద్రతా ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. %×ూాఖీ×ఠ% చైల్డ్ సీటింగ్ యాంకరేజ్‌లు కూడా అన్ని కార్లలో ఉండటం విశేషం.ఇన్విక్టో, గ్రాండ్ విటారా వంటి ప్రీమియం వేరియంట్లలో మరింతగా సేఫ్టీ అప్గ్రేడ్ చేశారు. ఇందులో లెవెల్-2 ాూణాూా, 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్‌ప్లే వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. ఇవి డ్రైవింగ్‌ను స్మార్ట్‌గా, సురక్షితంగా మార్చేలా పనిచేస్తాయి. అత్యధికంగా ఎదురుచూసిన డిజైర్ 5-స్టార్ రేటింగ్ సాధించింది. ఇది మారుతి భద్రతా ప్రమాణాల పట్ల చూపుతున్న నిబద్ధతను నిరూపిస్తుంది. బాలెనో మోడల్ కూడా 4-స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. ఈ విజయాల వెనుక కంపెనీ కఠినమైన టెస్టింగ్ విధానాలు ఉన్నాయి.రోహ్‌తక్‌లోని మారుతి యొక్క =ఒణ సెంటర్‌లో ప్రతి మోడల్‌ను 50కిపైగా క్రాష్ టెస్టులకు గురిచేస్తున్నారు. ఇందుకు కంపెనీ రూ. 3,800 కోట్లు వెచ్చించింది. హ్యాచ్‌బ్యాక్‌లు నుండి ఎస్‌యూవీల వరకు అన్ని వాహనాలను తగిన భద్రతా ప్రమాణాలతో మార్కెట్లోకి తీసుకురావడమే మారుతి లక్ష్యం.మారుతి సుజుకి తీసుకుంటున్న ఈ చర్యలు వినియోగదారుల భద్రతకు పెద్ద బూస్ట్. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాలన్న ధ్యేయంతోనే మారుతి ముందడుగు వేస్తోంది. వారి మాటలకంటే, తీసుకుంటున్న చర్యలే దీనికి నిదర్శనం.

వార్తాతరంగాలు
మంగళవారం 11 ఆగస్టు 2025

## బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**అక్కలకు రాఖీ కట్టి అన్నాచెల్లెలు అనుబంధాన్ని మరింత బలపరిచారు**





**షాద్నగర్ 11(స్కై న్యూస్):**జిల్లా బీసీ సేన సదర్ శ్రీనివాస్,అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అక్కలకు రాఖీ కట్టి అన్నాచెల్లెలు అనుబంధాన్ని మరింత బలపరిచారు.అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు భాష వరలక్ష్మి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సౌజన్య, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు వసంత, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,నందిగామ మండల ఉపాధ్యక్షులు మొగిలేటి నరసింహులు,ఫరూక్నగర్ మండల అధ్యక్షులు రవి,జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్,ఫరూక్నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కల జలజ,షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్,షాద్ నగర్ టౌన్ ఉపాధ్యక్షురాలు బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు రాఖీ కట్టిన చిన్నారులు



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 11 (స్కై న్యూస్):**రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కు రాఖీలు కట్టిన బాల సదనం పిల్లలు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు బాల సదనం పిల్లలు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నారులు చూపించిన ప్రేమ మరియు ఆప్యాయత నాకు ఎంతో ఆనందం కలిగించింది. వారితో కలిసి ఈ పండుగను జరుపుకోవడం నాకు సంతోషంగా ఉందని అన్నారు. అలాగే, బాల సదనం పిల్లల చదువు, ఆరోగ్యం కొరకు ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుంది, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.

## నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో న్యూ పవర్ కుంగ్‌ఫు అకాడమీ విద్యార్థుల సత్తా





**రంగారెడ్డి 11(జిల్లా షాద్‌నగర్(స్కైన్యూస్ )**లోని న్యూ పవర్ కుంగ్‌ఫు అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లోని రోజీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 4వ నేషనల్ కరాటే, కుంగ్‌ఫు, తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో ఈ అకాడమీకి చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ పోటీల్లో రాహుల్, చేతన్, ప్రేమ్ మొదటి స్థానంలో నిలిచి విజేతలుగా నిలిచారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి వీరు ఈ విజయాన్ని సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ఛాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించిన వెంకటేష్ మాస్టర్‌ను ఆయన అభినందించారు. క్రీడల్లో పిల్లలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కనకం యాదవ్ తల్లిదండ్రులకు సూచించారు. క్రీడల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ బాలరాజ్, నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ), శివకృష్ణ మాస్టర్‌తో పాటు పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రత మన చేతిలోనే ఉంటుంది: డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**చోరీ సొమ్మును రికవరీ చేసిన పోలీసులు**



**చుంచుపల్లి ఆగస్టు 11 ( స్కై న్యూస్):**ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని దాని దృష్టిలో ఉంచుకొని కాలనీలలో గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్ట్ 4వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగిని వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేదించాలని తెలిపారు. ఆదివారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటిఐ వద్ద టు టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష్మీదేవి పల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేష్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెం చెందిన ఓర్సు కుమార్ చెందిన ఇరువురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై అనుమానస్పదంగా వస్తున్న వారిని అదుపు లోనికి తీసుకొని, సోదా చేయగా బంగారు వస్తువులు నగదు కలిగి ఉండడంతో వారిని ప్రశ్నించడంతో ఈనెల 4వ తేదీన రుద్రంపూర్ చెందిన రమణ ఇంటిలో దొంగతనం చేశామని వారు తెలిపారని ఆయన అన్నారు వారి వద్ద 22 తులాల బంగారం, 268 గ్రాముల వెండి, 2,78,000 నగలను రికవరీ చేసినట్లు డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ ప్రతాప్ సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి







**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నారాయణపేట ఆగస్టు 11 (స్కైన్యూస్)** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మద్దూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే ఔట్ పేషంట్ ల వివరాలను రిసెప్షన్ లో రిజిస్టర్ ను చూసి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డుకు వెళ్ళి రోజుకు ఎంతమంది చిన్నారులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చిన్న పిల్లల వైద్య నిపుణుడు క్రాంతి కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల కంటే అధికంగా మరి కొన్ని పడకలతో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని ఆర్ఎంఓ పావని, వైద్యుడు క్రాంతి కిరణ్ కలెక్టర్ కు తెలపగా, స్పందించిన కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 5 పడకలను వినియోగించుకోవాలని సూచించారు. ఆస్పత్రికి అవసరమైన స్టాఫ్, ఇతర వైద్య పరికరాల జాబితా ఉన్నతాధికారుల దృష్టిలో ఉందని, త్వరలో మంజూరు అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. ఎక్కువగా చిన్న పిల్లల కు జ్వరాలు వస్తున్నాయని, వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆమె ఆదేశించారు. అయితే ఆస్పత్రికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొంత ఆటంకం ఏర్పడుతోందని ఆర్ఎంవో తెలపగా వెంటనే మరమ్మతు చేయించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రికి జనరేటర్ కూడా మంజూరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఒకరిద్దరు రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు.

**గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

మద్దూరు మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆ పాఠశాలలోని 8 వ తరగతి గదికి వెళ్ళి అల్పాహారం ఏం ఇచ్చారని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల వంటగది కి వెళ్ళి మెనూ బోర్డును పరిశీలించారు. మెనూ ను క్రమం తప్పకుండా అమలు చేయాలని ప్రిన్సిపల్ కు సూచించారు. మెస్ కమిటీ విద్యార్థినుల తో మాట్లాడారు. రోజు భోజనం ఎలా ఉంటుందని, అందరూ అల్పాహారం భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుగుతున్నారా ? లేదా అని తెలుసుకున్నారు. పాఠశాలలో ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతున్నారా ? అని ప్రశ్నించగా, కేవలం ఒక విద్యార్థిని మాత్రమే చిన్నపాటి రుగ్మత తో ఉందని, ప్రస్తుతానికి బాగానే ఉందని ఏ ఎన్ ఎం తెలిపారు. పాఠశాలలో సిక్ రూమ్ ఉందా అని కలెక్టర్ ఆరా తీశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని ఆమె అడగడంతో ఏమీ లేవని ప్రిన్సిపల్ తెలిపారు. ఏది ఏమైనా ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పక్కనే ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రి ఉందని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్ళి చికిత్స చేయించాలన్నారు. పాఠశాలలో ఒక్క మలేరియా, డెంగ్యూ కేసు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల, పరిసరాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయించి, పాఠశాల పరిసరాల చుట్టూ దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని మున్సిపల్ అధికారిని ఆమె ఆదేశించారు. అలాగే పాఠశాల కు సంబంధించి మరో అద్దె భవనంలో ఉంటున్న విద్యార్థినులు భోజనానికి ఇక్కడికి వచ్చేటప్పుడు చెప్పులు లేకుండా రావద్దని, వారిని తీసుకువచ్చేటప్పుడు టీచర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థినిలు వచ్చి వెళ్లే దారిలోనూ విష పురుగులు తిరగకుండా ఆ దారిని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారికి సూచించారు. వంట గది పక్కనే ఉన్న 9 వ తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కార్యక్రమం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడి విద్యార్థినులకు లేవని ప్రిన్సిపల్ తెలిపారు. పాఠశాల రెండు భవనాలలో మొత్తం ఎంతమంది విద్యార్థినులు ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా ఒక భవనంలో 360, మరో భవనంలో 168 మంది విద్యార్థినులు ఉండి చదువుకుంటున్నారని ప్రిన్సిపల్ తెలపగా రోడ్డు అవతలి వైపు భవనంలో ఉన్న 168 మంది విద్యార్థినులను రేనివట్ల వెళ్ళే మార్గంలోని పాఠశాల భవనం ముందు ఉన్న మరో అద్దె భవనంలో కి మార్చాలని అప్పుడు రెండు భవనాలు ఎదురెదుగా ఉంటాయని, విద్యార్థినులు దూరం నడిచి వెళ్ళే ఆస్కారం ఉండదని కలెక్టర్ తెలిపారు. గురుకుల పాఠశాల నిబంధనలు ఎలా ఉన్నాయో చూసి కొత్త భవనంలోకి విద్యార్థినులను మార్చాలని ఆమె సూచించారు. రెండు వేర్వేరు భవనాలలో ఉండి, అక్కడి నుంచి ఇక్కడికి విద్యార్థినులు వచ్చి వెళ్లి ఇబ్బందులు పడే కంటే ఒకే చోట ఉన్న వేర్వేరు భవనాలలో ఉండటం మంచిదని కలెక్టర్ తెలుపుతూ వీలైనంత త్వరగా కొత్త భవనంలోకి మార్చాలని ఆమె ఆదేశించారు.

## వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలి..

**బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు**





**షాద్నగర్ 11(స్కైన్యూస్):**కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలతో వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమాలు నిర్వహించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అరిజిన్ హోటల్ సమావేశ మందిరంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమితి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ 11 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు గ్రామీణ పేదలకు చేసిందేమీ లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదనుదోచిపెడుతున్నదన్నారు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12, 000 ఇస్తామన్న పథకాన్ని హామీని వెంటనే అమలు పరచాలన్నారు. ఎన్నికల హామీలను అమలు పరచకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు. కాంతయ్య ప్రసంగిస్తూ డిమాండ్స్ సాధనకై సెప్టెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాల న్నారు. మోతె లింగారెడ్డి తాటి వెంకటేశ్వర్లు బుద్ధులజంగయ్య సృజన్ కుమార్, యేసయ్య, బాబు ఎస్ లక్ష్మయ్య బల్గురి నరసింహ పాండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి





**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట ఆగస్టు 11( స్కై న్యూస్) జిల్లాలోని** ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది ఫిర్యాదులను లిజిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు, ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**నారాయణపేట ఆగస్టు 11 (స్కై న్యూస్)** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉండగలుగుతామని ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీ హంసవాహిని స్కూల్లో సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతులు కాళ్లు కడగకుండా ఆహారం తినడం వల్ల, బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జనలు చేయడం ద్వారా అపరిశుభ్రత తదితర కారణాలతో నులి పురుగు వ్యాప్తి చెంది పిల్లలలో రక్తహీనత, పోషక ఆహార లోపం, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయన్నారు. వీటి నివారించడానికి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఏదేని కారణంతో మాత్రలు తీసుకొని వారు ఈ నెల 18న మరోసారి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ దేవి కిష్టారెడ్డి, ఆశ కార్యకర్త రేణుకా, ఉపాధ్యాయులు నమ్రత, విజయ, అమల, షమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 22ఫిర్యాదులు



**నారాయణపేట ఆగస్టు 11 (స్కైన్యూస్)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కలెక్టర్ సిక్త పట్నాయక్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో
# బోనాలు సమర్పించిన భక్తులు..

**వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త రాజనర్సు**

**గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురి ఆకట్టుకున్నాయి**

**సెల్ఫీలతో పలువురు భక్తులు పోటీపడ్డారు**







**కొత్తగూడెం ఆగస్టు 11(స్కై న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవస్థానం సెంట్రల్ పార్క్ ఏరియా బంగ్లాదేశ్ ఏరియా లక్ష్మీదేవి పల్లి మండలం లో వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త పల్ల రాజనర్సు ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల జాతర ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ముందుగా లేపాక్షి హొటల్ వద్ద నుండి పూజా అనంతరం రథంపై కూర్చున్న అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా రైతు బజార్ రైల్వే స్టేషన్ మీదుగా గణేష్ టెంపుల్ లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వరకు బోనాలు సమర్పించడం కొరకు డీజే లకు నాట్యాలు చేస్తూ బయలుదేరిన భక్తులు. దారి పొడుగుతా వేషధారణలు పోతురాజుల నృత్యాలతో ఊరేగింపుగా శ్రీ పోచమ్మ అమ్మవారికి ఆలయ వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ తదితరులు ఈ ఊరేగింపులో పాల్గొని బోనం ఎత్తుకున్నారు. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు వారు చేసే నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వచ్చి నాట్యం చేసిన విధంగా కన్నులకు కట్టినట్టుగా వేషధారణలు పలువురి భక్తులను ఆకట్టుకున్నాయి. కిరణ్ మెగా ఈవెంట్ వారు ఈ బోనాల ఈవెంట్ ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త రాజనర్సు మాట్లాడుతూ గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వానకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయని అంగరంగ వైభవంగా శ్రావణమాస బోనాల జాతరలొ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినారని మైసమ్మ పెద్దమ్మ ఎల్లమ్మ వంటి పేర్లతో పిలిచే పోచమ్మ తల్లిని మహంకాళి అవతారంగా భావిస్తారని శ్రావణ మాసంలో పోచమ్మ తల్లికి మహిళా పక్షులు ఒక్కపొద్దు నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో పలువురు భక్తులు బోనాలు సమర్పించారని ఆలయ ధర్మకర్త రాజనర్సు అన్నారు.

## సెలవులకు ఊరెళ్తున్నారా..
# జరభద్రం..

**ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి :ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




**కొత్తగూడెం ఆగస్టు 11 (స్కై న్యూస్ ):**వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.ఈ నెల 15,16 ,17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు.ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు.ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు.ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కేటీపీఎస్ , నవభారత్,%×% ఐ టి సి, బి టి పి ఎస్ ఇతర ప్రభుత్వ ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో,గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# నులిపురుగుల వల్ల పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధి పై ప్రభావం పడుతుంది

**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం ప్రారంభం**

**ప్రారంభించిన శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్**

**డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం మండే హెచ్ ఓ**





**షాద్నగర్ 11(స్కైన్యూస్):**ఈరోజు డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో షాద్నగర్, ఫరూక్నగర్ మండల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం పురస్కరించుకొని వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మన షాద్నగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి స్కూలు మరియు జూనియర్ కాలేజీలు.. మొత్తం 689 స్కూల్లో ఉన్న, 1 నుండి 19 సంవత్సరములు గల పిల్లలు 87,642 మంది విద్యార్థులకు ఈరోజు విద్యార్థుల పేగులలో ఉన్న నులిపురుగులను , నివారించడానికి మన తెలంగాణ ప్రభుత్వము ఏర్పాటుచేసిన ఆల్బెండజోల్ మాత్రం విద్యార్థులకు మింగించనున్నారు అని షాద్నగర్ శాసనసభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 122 వైద్య సిబ్బంది , 286 మంది ఆశాలు మరియు 318 మంది అంగన్వాడీ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, విద్యార్థులందరికీ ఆల్బెండజోలు మాత్రలు వేసుకోవడం వలన వారు పేగులలో ఉన్న నులిపులను నివారించబడతాయని, విద్యార్థులలో రక్తహీనతను తగ్గిస్తుంది అని, ఈ మాత్రలు వేసుకోవడం వలన విద్యార్థుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది అని శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. విద్యార్థులు కడుపులో నులిపురుగులు ఉండవలన వాళ్ళు తీసుకున్న ఆహారము నులిపురుగులు తినడం వలన విద్యార్థులు మానసికంగా శారీరకంగా ఎదుగుదల తగ్గిపోతుంది అని చెప్పారు. ఈ విద్యార్థులు ఈ మాత్రలు వేసుకున్న తర్వాత నులిపురుగులు నివారణ జరిగిన తర్వాత విద్యార్థులు ఆరోగ్యంగా హెల్తిగా దృఢంగా మానసిక అభివృద్ధి చెంది వాళ్ళ ఉపాధ్యాయులు చెప్పే పాటలను సిద్ధగా విని మంచిగా చదువుకోగలుగుతారని షాద్నగర్ శాసనసభ్యులు చెప్పారు. అందువలన 1 నుండి 19 సంవత్సరంలో నీ విద్యార్థుల అందరికీ ఈరోజు ఆల్బెండజోలు మాత్రలు తప్పనిసరిగా మిగించవలసిన బాధ్యత, అందరి వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పైన ఉంది అని వీర్లపల్లి శంకర్ గారు తెలియజేశారు. అలాగే స్కూలు ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు స్కూల్లో ఉన్నత పాఠశాల కొత్త బిల్డింగును, స్కూలు చుట్టూ కాంపౌండ్ వాల్ ను మరియు అడిషనల్ గా మూడు గదులను, దాదాపు కోటి రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. తదుపరి డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగు ఉండటం వలన పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధి పై ప్రభావం చూపుతోందని, అందువలన పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలు మింగించడం వలన, విద్యార్థులు రక్తహీనతకు గురి కాకుండా, వారిలో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించబడి మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమమును ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 10 మరియు ఆగస్టు 10వ తారీఖున వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ లు అమృత, సువర్ణ, ఏఎన్ఎంలు స్వప్న , సుందరి, హెల్త్ సిబ్బంది రవికుమార్, లింగం, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, డ%శీ%గు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూరు బస్వం, శ్రీను నాయక్, పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, సయ్యద్ ఖదీర్, కరుణాకర్, మరియు స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు....

## మార్కెట్ యార్డు షాపులలో ముస్లింలకు నాలుగు షాపులను రిజర్వు చేయాలి



**గద్వాల, ఆగస్టు 11(స్కై న్యూస్):** ఆవాజ్ గద్వాల కమిటీ గద్వాల మున్సిపాలిటీలోని మార్కెట్ యార్డులో కొత్తగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వాణిజ్య దుకాణాల బహిరంగ వేలం నిర్వహించుటకు మున్సిపల్ కార్యాలయం సిద్ధంగా ఉన్నది. అయితే దుకాణాల వారీగా రిజర్వేషన్లు ఇతర వర్గాల వారిగా కేటాయించడం అయినది. కానీ అందులో ముస్లింలకు కేటాయించలేదు. మైనార్టీల యొక్క జీవనస్థితిగతులు చాలా దారుణంగా ఉన్నవి. సామాజిక రంగంలోనూ, ఆర్థిక రంగంలోనూ చాలా వెనుకబడి ఉన్నారు. సైకిల్ షాపు మెకానికులుగాను, పంచర్లు వేసే వారిగాను, పండ్ల బండిలో అమ్ముకునేవారు, కూలీలుగా మరియు చిన్న చిన్న పనులు చేస్తూ జీవితాన్ని నెట్టుకొస్తున్నారు. ఇతర వర్గాలకు కేటాయించిన రీతిలోనే ముస్లిం మైనార్టీలకు నాలుగు షాపులు రిజర్వ్ చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్, మొహమ్మద్ రహమతుల్లా, యూనుస్, మహబూబ్, ఇలియాస్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి రథోత్సవం



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 11 (స్కైన్యూస్):**గద్వాల పట్టణంలోని వీధిలో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో 354వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం స్వామివారికి బృందావనానికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం, అష్టోత్తర పారాయణం, తులసి అర్చన హస్తోదకం నిర్వహించారు. సాయంత్రం ప్రహల్లాద మూర్తి ఉత్సవ విగ్రహంతో పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ విచారణ కర్త ప్రభాకర్ రావు చింత రేవుల ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ గిరి రావు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## 5 రూపాయలు భోజనం క్యాంటీన్ ను సందర్శించిన ఎమ్మెల్యే



**జోగులాంబర గద్వాల ,ఆగస్టు 11 (స్కై న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 5 రూపాయలు భోజనం క్యాంటీన్ ను ఎమ్మెల్యే సందర్శించి భోజనము ప్రజలకు వడ్డించారు. అదేవిధంగా ప్రజలతో భోజనం ఎలా ఉందని విషయాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ కౌన్సిలర్స్ శ్రీను ముదిరాజ్, షకుర్ నాయకులు నాగేంద్ర యాదవ్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు
# మంచి ఆరోగ్యం ముఖ్యం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**పాల్వంచ ఆగస్టు 11 (స్కై న్యూస్ ):**విద్యార్థుల విద్యా ప్రగతికి శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా, సోమవారం పాల్వంచ బొల్లారిగూడెం మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమునకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువులో పూర్తి స్థాయి దృష్టి పెట్టగలరని, అందుకే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాధాన్యత వహిస్తోందని తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉండటం వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి తగ్గడం, అలసట, కడుపు నొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఇవి వారి శారీరక ఎదుగుదల, చదువులో ఏకాగ్రత, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు.ఈ సమస్యలను నివారించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను పూర్తిగా నిర్మూలించడంలో, రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,36,136 మంది పిల్లలు యువతకు ఈ మాత్రలు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, వసతి గృహం, అంగన్వాడీ కేంద్రం, కళాశాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకపోవడంతో పాటు, ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు ఇవ్వాలని, 1%-%2 సంవత్సరాల వయసు పిల్లలకు సగం మాత్ర, 2%-%19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర నమిలి మింగేలా చేయాలని సూచించారు.ఆగస్టు 18 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి మాత్రలు అందించడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణమని, వాటి నివారణ ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా, చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు
మంగళవారం 11 ఆగస్టు 2025

# భాగ్యనగరం... బాగుపడేదెప్పుడూ

**హైదరాబాద్, ఆగస్టు 11:** అరగంట వాన పడితేనే భాగ్యనగరం వీధులు నదుల్లా మారిపోతున్నాయి. నడుము లోతు వరకూ నీరు చేరి, రోడ్లపై మాన్‌హోల్స్ ఎక్కడ ఉన్నాయో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి. వర్షం పడుతుందంటే నగర ప్రజల హృదయాల్లో భయం పుడుతోంది "ఇంటికి సురక్షితంగా చేరతామో లేదో?" అన్న ఆందోళన.భాగ్యనగరం (హైదరాబాద్) వర్షాకాలంలో ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా వర్షం పడినప్పుడు వీధులు నదుల్లా మారడం, నగర ప్రజలకు నిత్యకృత్యంగా మారాయి. అరగంట వానకే రోడ్లన్నీ నీటితో నిండిపోతున్నాయి, మాన్‌హోల్స్ కనిపించకుండా పోతున్నాయి. ట్రాఫిక్ జామ్‌లు గంటల తరబడి కొనసాగి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్య ప్రతి వర్షాకాలంలో పునరావృతమవుతున్నా, దానికి శాశ్వత పరిష్కారం ఇంకా లభించలేదు.ఈ దుస్థితికి అనేక కారణాలు ఉన్నాయి.. హైదరాబాద్ నగరంలోని డ్రెయినేజీ వ్యవస్థ చాలా పాతది మరియు విస్తరిస్తున్న నగర అవసరాలకు సరిపోవడం లేదు. జనాభా పెరగడం, కొత్త ప్రాంతాలు అభివృద్ధి చెందడం వల్ల నీటి మళ్లింపు సరిగ్గా జరగడం లేదు. నగర అభివృద్ధిలో భాగంగా రోడ్లు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నా, వాటికి అనుగుణంగా డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. కాలక్రమేణా నాలాలు, చెరువుల చుట్టూ అక్రమ నిర్మాణాలు పెరిగి, సహజ నీటి ప్రవాహ మార్గాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దీంతో కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. వర్షాకాలానికి ముందు డ్రెయినేజీ క్లీనింగ్, రోడ్ల మరమ్మతులు చేస్తామనే వాగ్దానాలు అమలుకు నోచుకోవడం లేదు. దీనివల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి, వరదలు సంభవిస్తున్నాయి.ప్రతి వర్షాకాలం భాగ్యనగరం మునిగిపోకుండా ఉండాలంటే తాత్కాలిక చర్యలకు బదులుగా శాశ్వత పరిష్కారాలను అమలు చేయాలి.



నగర జనాభా, విస్తరణకు అనుగుణంగా ఆధునిక డ్రెయినేజీ వ్యవస్థను నిర్మించడం, పాత వ్యవస్థను పునరుద్ధరించడం అవసరం. నాలాలు, చెరువుల చుట్టూ ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి, సహజ నీటి ప్రవాహ మార్గాలను పునరుద్ధరించాలి. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వర్షపు నీటిని నిల్వ చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి, తద్వారా భూగర్భ జలాల మట్టం కూడా పెరుగుతుంది. భవిష్యత్ నగర అభివృద్ధి ప్రాజెక్టులలో డ్రెయినేజీ, నీటి పారుదల వ్యవస్థలను సమగ్రంగా చేర్చాలి.భాగ్యనగరం అభివృద్ధి చెందాలంటే, ప్రాథమిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం తప్పనిసరి. వర్షం అంటే భయం కాకుండా, ఆనందం కలిగించే రోజు రావాలంటే, ఈ సమస్యలకు ఒక సమగ్ర పరిష్కారాన్ని కనుగొనడం అవసరం. లేకపోతే, వర్షాకాలంలో నగర ప్రజల కష్టాలు ఇలాగే కొనసాగుతాయి.

**నరకం చూపించిన వాన**

హైదరాబాద్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా కురిసిన వానకు జన జీవనం అస్తవ్యస్తమైపోయింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ట్రాఫిక్ అడుగు కదలడానికి గంటలు పట్టింది. హైటెక్ సిటీ ప్రాంతంలో అయితే మరింత నరకప్రాయం. ఎక్కడికక్కడ అధికారులు వెంటనే వెంటనే చర్యలు తీసుకున్నప్పటికీ ట్రాఫిక్ మాత్రం ముందుకు కదల్లేరు. అర్ధరాత్రి వరకు వాహనదారులు రోడ్లపైనే జాగారం చేశారు. హైటెక్ సిటీ నుంచి హయత్ నగర్ వరకు అటు గాజులరామారం వరకు ఇటు శంషాబాద్ వరకు ఎక్కడ చూసినా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఓవైపు దంచి కొడుతున్న వాన మరోవైపు ముందుకు కదలని ట్రాఫిక్. నిజంగా ప్రయాణికులు బాధ వర్ణణాతీతం. రోడ్డుపై పారుతున్న వరద నీటిలో కొన్ని కార్లు కొట్టుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రియల్ టైంలో పని చేసే అధికారులు కనిపించడం లేదని నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఆఫీస్ నుంచి వచ్చే వాళ్లది ఒక బాధ అయితే ఆఫీస్‌కు నైట్ షిఫ్టులకు వెళ్లే వాళ్లది మరో బాధ. షిఫ్టు టైం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫొటోలు క్లిక్ చేసి చలానాలు రాసే డిపార్ట్మెంట్‌గా ట్రాఫిక్ విభాగం పేరు తెచ్చుకుందే తప్ప రియల్ టైంలో ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు సిద్ధంగా లేదని మండిపడుతున్నారు. ఇలా వర్షంలో చిక్కుకుపోతామని ఆఫీసుల్లోనే వాహనాలు వదిలి మెట్రోను ఆశ్రయించిన వారికి అక్కడ క్రౌడ్ చూసి బిత్తర పోయారు. అన్ని మెట్రో టెర్మినల్స్‌లో కూడా భారీ క్యూలు కనిపించాయి. వచ్చిన మెట్రోలు కిక్కిరిసిపోయాయి. ఏదోలా ఇంటికో ఆఫీస్‌కో చేరుకోవాలన్న ఆశతో నగరవాసులు మెట్రోలో ఇబ్బందిపడుతూనే ప్రయాణం చేశారు. కనీసం నిలబడేందుకు కూడా జాగా లేక సమస్యలు ఎదుర్కొన్నారు.ప్రైవేటు ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయించే వారిది మరో బాధ. క్యాబ్‌లు, ఆటోలు గంటల తరబడి బుక్ కాలేదు. అయినా కొందరు డ్రైవర్ల వచ్చేందుకు ఆసక్తి చూపలేదు. రిజెక్టు కొట్టారు. ఇలా అన్ని వైపుల నుంచి నగర వాసులను వాన తెగ ఇబ్బంది పెట్టేసింది.

## "నోటిఫికేషన్ ద్వారా జి ఎఫ్ సి GFC" పోస్టులు భర్తీ చేయాలి , రూరల్ డెవలప్మెంట్ చదివిన వారిని నింపాలి

ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యా కమిషన్ జీవో [ G.0.] "12" మరియు"302 "నెంబర్ జూనియర్ కాలేజీలో వివిధ రకాల వృత్తి విద్యా కోర్సులలో జనరల్ ఫౌండేషన్ కోర్స్ జి ఎఫ్ సి [GFC] ఒకటి అంశాన్ని బోధించుటకు "ఎంఏ రూరల్ డెవలప్మెంట్" చదివిన వారు మాత్రమే అర్హులని ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యా కమిషనర్ జీవోలో పొందుపరచడం జరిగింది." ఎం ఏ గ్రామీణ అభివృద్ధి లేదా" రూరల్ డెవలప్మెంట్ కోర్సు "పూర్తి చేసిన నిరుద్యోగులు వేల సంఖ్యలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా .ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జనరల్ ఫౌండేషన్ కోర్స్ ని అర్హత లేని వారితో బోధిస్తున్నారు. అర్హత కలిగిన రూరల్ డెవలప్మెంట్ నిరుద్యోగులను మాత్రమే జనరల్ ఫౌండేషన్ కోర్స్ బోధించుటకు తీసుకోవాలని ఎం ఏ రూరల్ డెవలప్మెంట్ పూర్తి చేసిన నిరుద్యోగులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏమే రూరల్ డెవలప్మెంట్ పూర్తి చేసిన నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నటువంటి విధానం. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి జి ఎఫ్ సి సబ్జెక్టు బోధించడానికి ఎమ్మే రూరల్ డెవలప్మెంట్ వారిని వర్తి చేయాలి.



**కొండ కృష్ణ**
**9676273325**

# పామ్ అయిల్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలి

**ములుగు:**ములుగు జిల్లా, ఇంచర్ల గ్రామంలో %ఖు% బయో సైన్సెస్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రారంభోత్సవంలో మంత్రులు సీతక్క, తుమ్మల పాల్గొన్నారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 5 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, మరో 5 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## రాష్ట్రాల్లో సృష్టి
# రహస్యాలు




**హైదరాబాద్, ఆగస్టు 11:**సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసు తీవ్రత జాతీయ స్థాయికి చేరింది. డాక్టర్ నమ్రతకు చెందిన సృష్టి హాస్పిటల్ పెద్ద ఎత్తున నగదు లావాదేవిలు జరపడంతో మనీల్యాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. దాంతో తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన సృష్టి హాస్పిటల్ కేసులోఈడీ రంగ ప్రవేశం చేసింది. తమకు కేసు వివరాలను తెలియజేయాలని ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీసులకు లేఖ రాశారు.డాక్టర్ నమ్రత సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పేరుతో 8 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగించినట్లు పోలీసులు గుర్తించారు. దాదాపు 80 మంది పిల్లలను విక్రయించి రూ.25 కోట్ల వరకు వసూలు చేసినట్లు భావిస్తున్నారు. ఆ డబ్బును డాక్టర్ నమ్రత విదేశాల్లో పెట్టుబడులు పెట్టినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు మనీ లాండరింగ్ జరిగిందని గుర్తించారు. సృష్టి ఫర్టిలిటీ సెంటర్ డాక్టర్ నమ్రత ఎనిమిది రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా కోట్ల రూపాయలు సంపాదించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ జరిగిందన్న ఆరోపణలతో ఈడీ రంగంలోకి దిగింది.సంతానం కలగడం లేదని ఆస్పత్రికి వస్తున్న దంపతులను లక్ష్యంగా చేసుకుని ఐవీఎఫ్ విధానంలో పిల్లలు పుడతారని నమ్మించి వారి వద్ద నుంచి లక్షల రూపాయాల్లో వసూలు చేసినట్లు డాక్టర్ నమ్రతపై ఆరోపణలున్నాయి. బిక్షాటన చేసేవారు, మద్యం తాగడానికి డబ్బుల కోసం చూసే వారిని తీసుకెళ్లి వారికి వెయ్యి రూపాయల చొప్పున ఇచ్చి వారి వద్ద నుంచి స్పెర్మ్ కలెక్ట్ చేసి ఐవీఎఫ్ చేశారని సైతం ఆరోపణలు వచ్చాయి. ఆపై నవజాత శిశువులను కొనుగోలు చేసి వారినే ఐవీఎఫ్ ద్వారా పుట్టిన పిల్లలు అని డాక్టర్ నమ్రత, హాస్పిటల్ సిబ్బంది ఎందరో దంపతుల నుంచి లక్షల రూపాయల చొప్పున వసూళ్లకు పాల్పడ్డారు.ఇటీవల విజయవాడ పోలీసులు ఒక నవజాత శిశువును అమ్ముతున్న గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ గ్యాంగ్‌లో అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ గ్యాంగ్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ పిల్లలను అమ్ముతున్నట్లు పోలీసులు తెలిపారు. విజయవాడలో ఇలాంటి మూడు నుంచి నాలుగు గ్యాంగ్లు క్రియాశీలంగా ఉన్నాయని సమాచారం. ఈ గ్యాంగ్లకు సృష్టి హాస్పిటల్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ గ్యాంగ్ సభ్యులు సృష్టి హాస్పిటల్ హైదరాబాద్ ఆఫీస్, విజయవాడ బ్రాంచ్‌ను సైతం సందర్శించినట్లు పోలీసులకు ఆధారాలు లభ్యమయ్యాయి. ఈ కేసులో పోలీసులు ఇదివరకే ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. డాక్టర్ నమ్రత కేసు విచారణలో పోలీసులకు సహకరించడం లేదు. పైగా త్వరలోనే బయటకు వచ్చాక తనను ఇబ్బంది పెట్టిన వారి సంగతి చూస్తానని చెప్పడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఏపీలో జరిగిన దానికి హైదరాబాద్ లో కేసు నమోదు విచారణ చేపట్టారని ఆమె తరపు లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు.

## బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో విపక్ష ఎంపీలు ఆందోళన

**ఢిల్లీలో ఉద్రిక్తత.. బారికేడ్లు ఎక్కి దూకిన ఎంపీ అఖిలేష్ యాదవ్**



**న్యూ డిల్లీ ఆగస్టు 11:**బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయం వరకూ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధానప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఎంపీలు మార్చ్ చేపట్టారు. ఎంపీలు చేపట్టిన ఈ ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది.ఇండియా కూటమి ఎంపీల ర్యాలీతో అప్రమత్తమైన పోలీసులు సంసద్ మార్గ్‌లో భారీగామోహరించారు. ఈసీ ఆఫీస్‌కు ర్యాలీగా వెళ్తున్న ఎంపీలను బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని చెప్పారు. అయితే, ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాజ్‌వాది పార్టీ చీఫ్, ఎంపీ అఖిలేష్ యాదవ్ బారికేడ్లు ఎక్కి దూకారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. మరోవైపు ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు పాల్గొన్నారు. వారందరినీ పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఎంపీల నిరసనతో రాజధాని ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# గిరిజనులకు అంబేద్కర్ వర్సిటీ ఉచిత విద్య...

**హైదరాబాద్, ఆగస్టు 11**:కొంత మంది ఉన్నత చదువులు చదివి.. పెద్ద ఉద్యోగం చేయాలనే ఆశతో ఉంటారు. కానీ దానికి తగ్గట్లు ఆర్థిక స్థోమత, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మధ్యలో తమ చదువులు ఆపేసి ఏదో ఒక ఉద్యోగం చేస్తుంటారు. ఇక మహిళలకు అయితే పెళ్లి చేసి.. తమ బాధ్యతలను తీర్చుకుంటారు చాలా మంది తల్లిదండ్రులు. కానీ.. వారికి ఇంకా చదవాలనే కోరిక మాత్రం అలానే ఉండిపోతుంది. అలాంటి వారి కోసం ఓపెన్ విద్య అనేది ఒక వరంలాంటిది. ముఖ్యంగా తెలంగాణలో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి వారి ఎందరో కలలను నెరవేర్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి.. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారికి వారి కోరికలను తీర్చింది.కొంతమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆశపడతారు. అయితే ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల చాలా మంది తమ చదువులను మధ్యలోనే ఆపేస్తుంటారు. అలాంటి వారిలో మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఇలా చదువుకు దూరమైన వారికి, ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, డిప్లొమా వంటి అనేక కోర్సులకు అడ్మిషన్లు ప్రకటిస్తుంది. ఇప్పుడు.. ఒక కొత్త నిర్ణయంతో ఈ యూనివర్సిటీ మరింత మందికి చేరువ




కానుంది.డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ విషయాన్ని వెల్లడించారు. యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మందికి ఉన్నత విద్య అందించినా, ఇంకా కొన్ని వర్గాల ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని, అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యను గుర్తించిన యూనివర్సిటీ, వారికి ఉన్నత విద్యను అందించాలని నిర్ణయించుకుంది.యూనివర్సిటీ నినాదం "%జుఽబఝ్ఙశీఅ ఫ్ ఎశీబతీ ఽశీశీతీర్‌వజూ%"కు అనుగుణంగా, మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ.. ఆదివాసీలకు ఇంకా పూర్తిస్థాయిలో చేరువ కాలేకపోయామని యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. అందుకే వారికి ఆర్థిక భారం లేకుండా, చదువుకు కావలసిన వనరులు అందించడానికి ఈ ప్రణాళికను రూపొందించారు.ఈ పథకం ప్రకారం.. ఆదివాసీ విద్యార్థులు ఎటువంటి బోధనా రుసుముచెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం రూ.500 నామమాత్రపు అడ్మిషన్ ఫీజుతో వారు డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చు. అంతేకాకుండా వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తారు. వసూలు చేసే ఆ డబ్బులు కూడా పుస్తకాల కోసమే అని తెలిపారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు వంటి తెగలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం అండగా నిలుస్తుంది. రాబోయే ఐదేళ్లలో కనీసం వెయ్యి మంది ఆదివాసీ విద్యార్థులను పట్టభద్రులుగా చూడాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళిక వల్ల చదువుకు దూరంగా ఉన్న ఆదివాసీ యువత తమ కలలను సాకారం చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇటీవల చదువుతో పాటే.. నెల నెలా స్టైఫండ్ పొందేందుకు ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే.ఈ ప్రణాళికలో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 13. పూర్తి వివరాల కోసం యూనివర్సిటీ హెల్ప్ డెస్క్ లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. 40-23680333 / 040-23680555.. కాల్ సెంటర్ : 1800 5990 101 లేదా వెబ్ సైట్.. www.braou.ac.in | www.online.braou.ac.in ను సంప్రదించవచ్చు.

# పాలస్తీనా ర్యాలీపై బీజేపీ ఆగ్రహం

**జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు.. చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**మానవత్వం కాదు మత-ఓటు రాజకీయాలే**

**పిల్లలను ర్యాలీల్లో వాడటం**

**జాతీయ జెండాకు అవమానం.**

**మత రాజకీయాలకు చివరి హెచ్చరిక బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఘాటు వ్యాఖ్యలు.**

**ఖమ్మం:** పాలస్తీనా సంఘీభావం పేరుతో ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీపై బీజేపీ ఘాటుగా స్పందించింది. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో భాజపా నేతలు సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు సమర్పించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులను అనుమతి లేకుండా పాల్గొనిపించడం, జాతీయ జెండాతో పాటు విదేశీ జెండాలను ఊపించడం, మతపరమైన భావజాలాన్ని పిల్లల మదిలో నింపే ప్రయత్నం చేయడం దేశ హితానికి విరుద్ధమని, నిర్వాహకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కలెక్టర్‌కు అందజేసిన ఫిర్యాదులో, ఇటీవల జరిగిన ర్యాలీకి సంబంధించిన అన్ని సంఘటనలను బీజేపీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, మానవత్వం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు ఆడటాన్ని ఖమ్మం ప్రజలు ఇక సహించబోరని హెచ్చరించారు. గాజా కోసం, పాలస్తీనా కోసం మీరు రోడ్లపై వేల ర్యాలీలు చేస్తారని, కానీ ఖమ్మం ప్రజల బాధలకు మాత్రం ఎప్పుడూ మౌనం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు.2023లో కాల్వట్టులో జరిగిన దారుణాన్ని గుర్తు చేస్తూ, ఒక హిందూ యువకుడిని ముస్లిం దుండగులు పెట్రోల్ పోసి మంటగలిపి హతమార్చిన సంఘటనపై ఒక్క స్పందన కూడా రాలేదని, రెండు నెలల క్రితం రైల్వే స్టేషన్ వద్ద 50 మంది ముస్లిం యువకులు టీ స్టాల్ యజమానిపై దాడి చేసినప్పుడు కూడా ఎటువంటి ఆందోళన కనిపించలేదని ఆయన ప్రశ్నించారు. అదే సమయంలో గాజా కోసం రాత్రింబగళ్లు ర్యాలీలు, ప్రెస్ మీట్లు, మీడియా కవరేజీలు నిర్వహించగలిగితే, ఇక్కడి ప్రజల బాధలపై మౌనం ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం




ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాయి గణేష్ నగర్ లవ్ జిహాద్ కేసు, తుమ్మలగడ్డలో మహిళలపై బెదిరింపులు, నరసింహ స్వామి ఆలయంలో దళిత మహిళపై వేధింపులు, ముష్టికుంట, కోడుమూరులో హిందూ మహిళలపై గంజాయి దాడులు %-% ఈ అన్నీ జరిగినా కూడా, మానవత్వం పేరుతో గొంతు విప్పిన వారంతా మౌనమే వహించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ సైనికుల త్యాగాలను గుర్తు చేసే ఆపరేషన్ సింధూరు విజయోత్సవ ర్యాలీలో కూడా ఈ నేతలు కనబడకపోవడం వారి అసలు మనసును బహిర్గతం చేస్తోందని వ్యాఖ్యానించారు.కాశ్మీర్‌లో మతం పేరుతో 27 మంది హిందువులను ఉగ్రవాదులు హతమార్చిన ఘటనపై కూడా ఈ నాయకులు నోరు విప్పకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే పాలస్తీనాను సమర్థిస్తూ, మన దేశానికి సహాయం చేసిన ఇజ్రాయిల్‌ను విమర్శించడం దేశభక్తి కాదని ఆయన ఎద్దేవా చేశారు.ర్యాలీలో పాఠశాల విద్యార్థులను కిలోమీటర్ల తరబడి నడిపించడం, జాతీయ జెండాకు సమానంగా విదేశీ జెండాలను పట్టించడం, పిల్లలకు వేషధారణలు చేయించడం దేశ ప్రతిష్టకు మచ్చగించడమేనని ఆయన ఆరోపించారు. ముస్లిం ఓటు బ్యాంకును కాపాడేందుకు హిందూ బాధలపై మౌనం వహించే ఈ రాజకీయ మోసాన్ని ప్రజలు బహిర్గతం చేస్తున్నారని స్పష్టం చేశారు.మతం చూసి మానవత్వం అమ్ముకునే ఈ మాయాజాలం ఇక చెల్లదని, జాతీయ సమస్యలపై మౌనం పాటిస్తూ, గాజా కోసం గొంతు విప్పడం ప్రజలతో మోసం చేయడమేనని ఆయన ఘాటు హెచ్చరిక జారీ చేశారు. అనంతరం ఖమ్మం నగర ఎసిపి రమణమూర్తికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంటేల విద్యాసాగర్, సన్నీ ఉదయ ప్రతాప్, దేవకి వాసుదేవరావు, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, మందడపు సుబ్బారావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మందా సరస్వతి, గుత్తా వెంకటేశ్వర్లు,ఆర్ వి ఎస్ యాదవ్, ఈదుల భద్రం , వేల్పుల సుధాకర్, రజినీ రెడ్డి, శ్రీరామనేనిమణి, తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు మంగళవారం 11 ఆగస్టు 2025

## ఆగస్టు ఫెస్ట్ వంటి వేదికలు

# దేశ సాంకేతికత ఆధారిత వృద్ధి

**హైదరాబాద్, ఆగస్టు 11:**ఏడు సంవత్సరాల విరామం తర్వాత, భారతదేశంలో స్టార్టప్‌లు, సృష్టికర్తలు, కలలు కనేవారు, ఆవిష్కర్తలు మరియు అంతరాయం కలిగించేవారి అతిపెద్ద వేడుక అయిన ఆగస్టు ఫెస్ట్, హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో గొప్పగా పునరాగమనం జరిగింది.మొదట వ్యవస్థాపకతపై దృష్టి సారించిన ఈ ఉత్సవం ఇప్పుడు టెక్నాలజీపై దృష్టి సారించింది - 2047 నాటికి భారతదేశం %వి%30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారాలనే ఆకాంక్షలకు అనుగుణంగా,తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు సీఈఓ స్పీడ్ శ్రీ జయేష్ రంజన్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక డైరెక్టర్ %జీ.ూా%. చౌదరిబీ సంగీత స్వరకర్త మరియు వ్యవస్థాపకుడు రమణ గోగులబీ మరియు ఆగస్టు ఫెస్ట్ వ్యవస్థాపకుడు కిరణ్ మావెరిక్ వంటి ప్రముఖులతో కలిసి ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ, భారతదేశం మరియు తెలంగాణ వారి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో పెద్ద ఆలోచనలు మరియు సాంకేతిక అంతరాయం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.2035 నాటికి రాష్ట్ర %+ఱూ%ని %వి%1 ట్రిలియన్‌కు మరియు 2047 నాటికి %వి%3 ట్రిలియన్‌కు పెంచడం, జాతీయ %+ఱూ%కి దాని సహకారాన్ని 5% నుండి 10%కి పెంచడం లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీని ఆయన హైలైట్ చేశారు."ఆవిష్కర్తలు, కలలు కనేవారు మరియు నూతన పోకడను ప్రవేశపెట్టేవారు మన ఆర్థిక వ్యవస్థకు పోస్టర్ బాయ్స్" అని ఆయన అన్నారు, ఆగస్టు ఫెస్ట్ వంటి వేదికలు రాష్ట్రం మరియు దేశంలో సాంకేతికత ఆధారిత వృద్ధి భవిష్యత్తును రూపొందించడంలో కీలకమైనవని అన్నారు.ఈ కార్యక్రమంలో తజిక్ %ు+×జ% (తెలంగాణా ఇన్నోవేషన్ సెంటర్) ద్వార తెలంగాణ ఆహార మరియు అనుభవ పర్యాటక యాక్సిలరేటర్ ప్రారంభించబడింది, ప్రతినిధులు మెరాజ్ ఫహీమ్ మరియు సోహెల్ ఖాన్ (లీడ్ - ఇన్నోవేషన్స్, %ు+×జ%) ప్రముఖులతో చేరారు.రమణ గోగుల, ప్రపంచ సాంకేతిక దృశ్యాన్ని ప్రతిబింబిస్తూ, కృత్రిమ మేధా యొక్క పెరుగుతున్న ప్రభావం గురించి మాట్లాడారు.

# గడప గడపకు సంక్షేమ ఫలాలు

**శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి:**మండలంలోని అప్పన్నపేట, బొంపల్లి, మేరపల్లి గ్రామాల్లో రూ.1 కోటి 10 లక్షల నిధులతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీలు, వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింత కుంట విజయరామణారావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల తోపాటు మహిళా సంఘ భవనం, అప్పన్నపేటలో కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. అలాగే ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసి, ఇళ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ, రూ.5వందలకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షల పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు, సన్న వడ్లకు రూ. 500 బోనస్, ఇసుక సులభతరం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకు వచ్చినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. మరోవైపు గ్రామ గ్రామాన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అరె సంతోష్, సందవేణి రాజేందర్, చింతపండు సంపత్, కలబోయిన మహేందర్, నుగిల్ల మల్లయ్య, శంకర్, బొంకురి అవినాష్, ముత్యాల నరేష్, జెడల రాజు, వేరేశం, రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీనివాస్, నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కత్తులతో వీధుల్లో దొంగలహాల్ చల్

**ఖమ్మం:**ఖమ్మంలో దొంగలు హాల్ చల్ చేస్తున్నారు.గొల్లగూడెంలో చోరీలు చేసేందుకు దొంగలు వీధుల్లో తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. చేతిలో మారణాయుధాలతో మాస్కులు ధరించి భయానకంగా ఉన్నారు. తాళం వేసిన ఓ ఇంట్లోకి ప్రవేశించి కలియతిరిగిన దృశ్యాలు వైరలవ్వగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సత్తుపల్లిలోని సింగరేణి కాలరీప్ లో కుడా దొంగలు చోరీకి ప్రయత్నించారు.

# జాతీయ నులిపురువుల నివారణ దినోత్సవం

**పాల్గొన్న రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...**

**ధర్మపురి:** విద్యార్థులు ఆరోగ్యంతోనే దేశ భవిష్యత్తు ఆధారపడిందని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మంత్రి లక్ష్మణ్ కుమార్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏ పథకం తీసుకొచ్చిన ప్రజల సంక్షేమం కొరకేనని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం కొరకు అందజేస్తున్న నులి పురుగు నివారణ మాత్రలు ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటాయని ఎలాంటి అపోహలు లేకుండా నిబంధనల ప్రకారం మాత్రలు వేయాలని హెల్త్ అధికారులకు సూచించారు మంత్రి.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డి.ఎం. అండ్. హెచ్. ప్రమోద్, ఓ. సి.డి.పి. ఓ వాణిశ్రీ ,పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్ వాడిలు ,హెల్త్ సిబ్బంది , పాల్గొన్నారు.

## మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో

# హృదయ విదారకరం

**రోడ్డు ప్రమాదంలో చనిపోయిన భార్యను బైక్‌కు కట్టి గ్రామానికి తీసుకెళ్లిన భర్త**

**నాగ్‌పూర్ ఆగస్టు 11:**మహారాష్ట్ర నాగ్‌పూర్ లో హృదయ విదారక ఘటన వెలుగుచూసింది. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన భార్యను ఓ వ్యక్తి బైక్‌కు కట్టి గ్రామానికి తీసుకెళ్లాడు. ఇందుకు సంబంధించిన షాకింగ్ దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ సియొనికి చెందిన 35 ఏళ్ల అమిత్ యాదవ్, గ్యార్సి దంపతులు గత కొంత కాలంగా నాగ్‌పూర్‌లో నివాసం ఉంటున్నారు. ఈనెల 9న రాఖీ సందర్భంగా వీరు మధ్యప్రదేశ్‌లోని కరన్‌పూర్‌కు బైక్‌పై బయల్దేరారు. అయితే వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను నాగ్‌పూర్-జబల్‌పుర్ జాతీయ రహదారి పై వేంగంగా వచ్చిన ట్రక్కు ఢీ కొట్టింది. దీంతో మహిళ బైక్‌పై నుంచి కిందపడిపోవడంతో.. ట్రక్కు ఆమెపై నుంచి దూసుకెళ్లిపోయింది. ఈ ఘటనలో మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.ప్రమాదంలో గాయపడిన అమిత్ యాదవ్.. సాయం కోసం వాహనదారులను అభ్యర్థించాడు. అయితే, సాయం చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దీంతో చేసేదేమీ లేక చనిపోయిన తన భార్య మృతదేహాన్ని బైక్‌కు కట్టుకుని మధ్యప్రదేశ్‌లోని తన గ్రామానికి బయల్దేరాడు. కాసేపటికి వీరి బైక్‌ను పోలీసులు ఫాలో చేసి ఆపారు. గ్యార్సి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగ్‌పూర్‌లోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీకి తరలించారు. అనంతరం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భార్య మృతదేహాన్ని బైక్‌కు కట్టుకుని తీసుకెళ్తున్న దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# కలెక్టర్ సారూ! కాపాడండి మహాప్రభో..

**కొడుకూ కోడలే కాలయములయ్యారు**

**ఆస్తి లాక్కున్నారు.. లేని ఎయిడ్స్ ఉందని నెపం పెట్టి గెంటేశారు**

**గద్వాల కలెక్టర్ ఎదుట వృద్ధురాలి ఆవేదన**

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 11(స్కై న్యూస్):**ఆస్తులు లాగేశారు! అవసరం తీరాక కొడుకూ కోడలే కాలయములయ్యారు. కంటికి పాపల కాపాడుకుంటారని ఆస్తినంతా కొడుకూ కోడలు రాసిందా వృద్ధురాలు. అయితే ఆస్తి దక్కినంక ఆమెతో ఆ కొడుకూ కోడలుకు ఆమెతో అవసరం తీరిపోయింది. దీంతో ఆమెను వీధిలోకి గెంటేశారు. అంతేకాక ఎయిడ్స్ ఉందని ప్రచారం చేశారు. తనకు ఏ జబ్బూ లేదని ఆ వృద్ధురాలు ఎంతో వేడుకున్నా పట్టించుకోలేదు. దీంతో ఆ వృద్ధురాలు కలెక్టర్‌ను ఆశ్రయించింది. ఎవరూ తనను చేరదీయకుండా చేశారని ప్రజావాణిలో తనను కాపాడాలంటూ దీనంగా వేడుకుంది. ఈ ఘటన గద్వాల జిల్లాలో సోమవారం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డెపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌బీ(80) సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె.మోహన్‌రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్‌కు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు.



ఫిర్యాదులో.. తన రెండో కుమారుడు, కోడలు చిన్న ఇస్మాయిల్, సాభేరాభాను తనను బాగా చూసుకుంటానని నమ్మబలికి ఇంటికి తీసుకెళ్లాడని, రామాపురం శివారులోని కోడలు సాబేరా భాను పేరున 4%-%26 ఎకరాలను, జూలకల్ శివారులో కొడుకు చిన్న ఇస్మాయిల్ పేరున 2%-%03 ఎకరాలను, కోడలు సాబేరా భాను పేరున 2%-%03 ఎకరాలను శాంతినగర్ తహసీల్దార్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ చేయించుకున్నారని, ఆస్తి రిజిస్ట్రేషన్ అనంతరం తన బాగోగులు చూడటం లేదని, మానసికంగా కృంగదీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు అంటరాని రోగం ఉందని, కనీసం తనకు ఎవరూ మంచినీరు కూడా ఇవ్వకుండా చేశారని పేర్కొన్నారు. ఆధార్ కార్డు లాక్కున్నారని, ఎవరినీ సంప్రదించకుండా తన ఫోన్ లాక్ చేసి పెట్టారని తెలిపారు. తనకు తెలియకుండా తులంన్నర బంగారాన్ని తీసుకున్నారని, సేవింగ్ అకౌంట్‌లోని డబ్బులను తనను వెంటతీసుకెళ్లి డ్రా చేసుకున్నారని, తనకు డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. కావున తన ఫిర్యాదును విచారించి తనకు న్యాయం చేయాలని కోరారు. తన పేరున రిజిస్ట్రేషన్ అయిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి మళ్లీ తన పేరున భూమి నమోదు చేయాలని, తన ఇంటిలో వారు ఉండకుండా తన శేష జీవితం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సదరు కోడలు, కుమారునిపై తగు చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి..

**హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ను సక్సెస్ చేయండి**

**బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధా రెడ్డి**

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 11 (స్కై న్యూస్):**రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని అన్నారు. దరూర్ మండల కేంద్రంలో హర్ ఘర్ తీరంగా మండల కార్యశాల మరియు తీరంగా ర్యాలీ మండల అధ్యక్షుడు తిమ్మా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధారెడ్డి హాజరై మాట్లాడుతూఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు.అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని







సూచించారు.13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఆగస్టు 12 నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు , యుద్ధ స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించే ప్రోగ్రాములు నిర్వహించాలన్నారు.మాజీ సైనికులు, అమరవీరులు, మాతృభూమి సేవలో ప్రాణాలర్పించిన పోలీసుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సన్మానించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బొటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి,జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టన్న, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,హర్ ఘర్ తీరంగా కన్వీనర్ సమత, శ్యామ్ రావ్,పాండు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, మాజీ మండల అధ్యక్షుడు రాజేష్ అయ్యా,మరియు మార్లబీడు జనార్దన్ రెడ్డి,బలిగేరా నల్లా రెడ్డి,తదితరులు ఉన్నారు.

# రూ. 22 లక్షల గంజాయి పట్టివేత..

**ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయి స్వాధీనం**

**కారుతో పాటు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి అరెస్టు..**

**భద్రాచలం ఆగస్టు 11 (స్కై న్యూస్ ):**ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయిని తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.22 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.హైదరాబాద్‌కు చెందిన ఒక అద్దెకారును కిరాయికి తీసుకొని కారులో ఒరిస్సా ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి కారులో 43 కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం కు పట్టుబ డ్డాడు.సురేందర్ సింగ్ (23) రాజ్‌కోట్, రాజస్థాని స్వంత స్వగ్రామం. కాని చాల కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది.భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధర్‌రావు, హెడ్‌కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్, జి . బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరిష్, వీరబాబు, ఉపేంద%-%ర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు.తెలంగాణకు చెందిన కారులో గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫో ర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.





# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే. పి.ఎ.సి .చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి. ఆగస్టు (స్కై న్యూస్) :**రూ.23 కోట్ల 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన %ూూజ% చైర్మన్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి, ఓయూ కాలనీ, పార్క్ ఆవెన్యూ, హనీఫ్ కాలనీ,ప్రేమ్ నగర్ %ూ% బ్లాక్, ప్రేమ్ నగర్ %దీ% బ్లాక్, సిద్దిక్ నగర్, గచ్చిబౌలి %ఖీూ% పాఠశాల, దుర్గం చెరువు గెట్ వద్ద ,దర్గా సాయి నగర్, కాలనీలలో రూ. 7 కోట్ల 27 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు పాఠశాల భవనం నిర్మాణం పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేసిన %ూూజ% చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం రాజరాజేశ్వరి, ఓయూ కాలనీ, పార్క్ ఆవెన్యూ, హనీఫ్ కాలనీ,ప్రేమ్ నగర్ %ూ% బ్లాక్, ప్రేమ్ నగర్ %దీ% బ్లాక్, సిద్దిక్ నగర్, గచ్చిబౌలి %ఖీూ% పాఠశాల, దుర్గం చెరువు గెట్ వద్ద ,దర్గా







సాయి నగర్, కాలనీలలో రూ. 7 కోట్ల 27 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు పాఠశాల భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137